సత్యం శివం సుందరం

శ్రీ సరస్వతీ విద్యాపీఠము

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

సంపుటి : 50 సంచిక : 04 వెల : రూ. 18/- పుటలు : 36

శ్రీ పరాభవ నామ సంవత్సరం, చైత్ర -వైశాఖ మాసములు ఏప్రిల్ : 2026











బాలల వికాసం కొరకు

## సంస్కార సాధనావర్గ

### శ్రీశారదాధామము

03.05.2026 నుండి 17.05.2026 వరకు





# శ్రీ సరస్వతీ విద్యాపీఠము - తెలంగాణ

## ఆచార్య ప్రశిక్షణ వర్గల తేదీలు

| వర్గల | వివరములు | తేదీలు | రోజులు | శుల్కము |
|---|---|---|---|---|
| 1. | శిశువాటిక పూర్వార్థ ప్రశిక్షణ వర్గ<br>(అరుణ నుండి 2వ తరగతి వరకు) | 27.04.2026 మధ్యాహ్నము నుండి<br>18.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 2. | శిశువాటిక ఉత్తరార్థ ప్రశిక్షణ వర్గ<br>(అరుణ నుండి 2వ తరగతి వరకు) | 27.04.2026 మధ్యాహ్నము నుండి<br>18.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 3. | ప్రాథమిక పూర్వార్థ వర్గ<br>(3,4,5 తరగతులు బోధించువారికి) | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 4. | ప్రాథమిక ఉత్తరార్థ వర్గ<br>(3,4,5 తరగతులు బోధించువారికి) | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 5. | మాధ్యమిక, ఉన్నత పూర్వార్థ వర్గ<br>(6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 6. | మాధ్యమిక, ఉన్నత ఉత్తరార్థ వర్గ<br>(6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 5. | ఉన్నత పూర్వార్థ వర్గ<br>(6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 6. | ఉన్నత ఉత్తరార్థ వర్గ<br>(6,7) (8,9,10)తరగతులు బోధించువారికి | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 7. | కార్యాలయ పూర్వార్థ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 8. | కార్యాలయ ఉత్తరార్థ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 9. | పి.ఇ.టి. పూర్వార్థ ప్రశిక్షణ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 10. | పి.ఇ.టి. ఉత్తరార్థ ప్రశిక్షణ వర్గ | 30.04.2026 మధ్యాహ్నము నుండి<br>21.05.2026 మధ్యాహ్నము వరకు | 20 | 6,000/- |
| 11. | సంస్కార సాధన వర్గ<br>(4 నుండి 9 తరగతులు) | 3.05.2026 మధ్యాహ్నము నుండి<br>17.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 5,000/- |

ఆచార్య ప్రశిక్షణ వర్గ ప్రాథమిక, మాధ్యమిక-ఉన్నత మరియు సంస్కార సాధనావర్గల కేంద్రము :- శిక్షణకేంద్రము, శ్రీశారదాధామము, బండ్లగూడజాగీర్, భాగ్యనగరము.

సంప్రదింపులకు :-

1) శ్రీ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు - ప్రాంత శైక్షణిక ప్రముఖ్ - 9030534548

2) శ్రీ తాయి చంద్రశేఖరగుప్త - శిక్షణకేంద్ర ప్రముఖ్ - 7013980719

శిశువాటిక వర్గ కేంద్రము :- శ్రీసరస్వతీ విద్యామందిర్ ఉన్నత పాఠశాల, కామారెడ్డి

సంప్రదింపులకు :-

1) శ్రీ కాటం రవీందర్ , ప్రాంత శిశువాటిక సంయోజక్- 9493546748

2) శ్రీ నల్లా నాగభూషణం, ప్రధానాచార్యులు, కామారెడ్డి - 9490567960

# స్ఫూర్తి

## విద్యావిషయక మాస పత్రిక

కలియుగాబ్ది-5128, శాలివాహన శక సం. 1948, శ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర-వైశాఖ మాసములు

సంపుటి : 50, సంచిక : 04 , ఏప్రిల్ 2026 , పుటలు : 36, వెల : రూ.18/-

సంపాదకులు

**డా॥ అన్నదానం వేం. సుబ్రహ్మణ్యం**

ప్రచురణ కర్త

**పసర్తి మల్లయ్య**

**సంపాదకమండలి**

రావుల సూర్యనారాయణ

రమా విశ్వనాథన్

గోపగోని సప్తగిరి

అన్నావర్జుల శ్రీనాథ్

పతకమూరి శ్రీనివాసరావు

**ముద్రణ**

సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్,

హైదరాబాద్-500004

**డి.టి.పి.**

**స్ఫూర్తి గ్రాఫిక్స్**

శ్రీ సరస్వతీ విద్యాపీఠము,

ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004

**స్ఫూర్తి చందా వివరములు**

**స్ఫూర్తి వార్షిక చందా రూ॥ 220-00 లు**

యం.ఓ./ డి.డి. ద్వారా

శ్రీ సరస్వతీ విద్యాపీఠము పేరున

క్రింది చిరునామాకు పంపగలరు.

**శ్రీ సరస్వతీ విద్యాపీఠము**

ఇ.నెం. 6-3-597/ఎ/7,

వేంకటరమణ కాలనీ,

ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.

ఫోన్ : 040-23316160, 23316084

**e - mail :sphoortissvp@gmail.com**

## అమృతవాణి

శ్లో॥ సంతుష్టో భార్యయా భర్తా భర్త్రాభార్యా తథైవ చ ।

యస్మిన్నేవ కులే నిత్యం కల్యాణం తత్ర వై ధ్రువమ్ ॥

**భావము :** ఏ కుటుంబము నందు భార్య ద్వారా భర్త, భర్త ద్వారా భార్య సంతోషంగా ఉంటారో ఆ కుటుంబమునందే కాదు వంశము నందే నిశ్చితముగా శుభములు కలుగుతాయి. భార్యభర్తలు పరస్పరమూ అ ప్రసన్నంగా ఉంటే ఆ కుటుంబంలో నిత్యము కలహమే కాపురం చేస్తుంది.

## ఈ సంచికలో . . .

| | |
|---|---|
| సంపాదకీయము | ... 04 |
| వేసవి సెలవులు-బాలల వికాసం | ... 05 |
| దేశ గౌరవం | ... 07 |
| కుచేలుడు కుబేరుడు కావాలి! | ... 09 |
| పోతన భాగవతము | ... 11 |
| ఆరు చరణాల వందేమాతరం | ... 13 |
| శంకరావతారం - జాతీయ సమైక్యత | ... 15 |
| చిత్రమాలిక | ... 17 |
| శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు | ... 21 |
| లోకజ్ఞానం - 209 | ... 22 |
| ఈ పేజీ మాతృ మూర్తులకు | ... 23 |
| పునాది అక్షరాస్యత | ... 25 |
| నేస్తం | .. 27 |
| మన భారతీయం-మహాదేవాలయం | ... 29 |
| పూర్వవిద్యార్థుల సమ్మేళనం - పాలమూరు | ... 31 |
| వార్తలు | ... 33 |

Printed & Published by **Pasarti Mallaiah** on behalf of Sri Saraswathi Vidya Peetham (Owner) and Printed at **Sai Likhita Printers**, # 6-2-959, D.B.Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd - 500004 and Published at Sri Saraswathi VidhyaPeetham, # 6-3-597/A/7, Venkataramana Colony, Khairatabad, Hyd - 500004 (Publication Place) Editor : **Dr. Annadanam Venkata Subrahmanyam.**

# ప్రతి పక్షపు వికృత చేష్ట

ప్రపంచంలో వస్తున్న సాంకేతిక విప్లవానికనుగుణంగా భారతదేశం కూడ సాంకేతిక విజ్ఞానానికి పెద్దపీట వేస్తోంది. ఫిబ్రవరి మాసంలో అయిదు రోజుల పాటు దేశ రాజధానిలోని భారత మంటప్‌లో **"ఇండియా ఏ.ఐ. ఇంపాక్ట్ సమ్మిట్ 2026"** జరిగింది. కృత్రిమ మేధా (ఏ.ఐ.) రంగానికి చెందిన అంతర్జాతీయ దిగ్గజాలు 20 పైగా దేశాల నుండి 500 మందితో పాటు ఎందరో విద్యావేత్తలు, పరిశోధకులు, పలుదేశాధినేతలు, అనేక మంది మంత్రులు పాల్గొన్నారు. భారతదేశ ప్రధాని ఏ.ఐ. పట్ల భారత దృక్పథానికి అంతర్జాతీయ సహకారం కావాలని పిలుపునిచ్చారు. సదస్సు చర్చలతో, మంతనాలతో పూర్తయింది. అయితే ఈ సమయంలోనే మనదేశంలోని ప్రధాన ప్రతి పక్షానికి చెందిన యువ కార్యకర్తలు క్యూఆర్ కోడ్‌తో ప్రవేశ పత్రాలు సంపాదించి, సభలో ప్రవేశించి అర్థనగ్నంగా వేదికపైకి వెళ్ళి **"మోదీ రాజీపడ్డారు, అమెరికా ఒప్పందాన్ని ఒప్పుకోము. ఎపిస్టీన్ ఫైల్స్ మాటేమిటి?"** అంటూ నినాదాలు చేస్తూ భారతదేశ ప్రతిష్ఠను దిగజార్చారు. ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు ఒక వికృత క్రీడను కొనసాగించి దేశానికి తలవంపులు తెచ్చారు. అదీ ఈ దేశంలో ప్రతిపక్షం నిర్వహిస్తున్న పాత్ర. ఇది ప్రతిపక్ష పాత్రయా? దేశద్రోహకర చర్యా? ఒక్కసారి దేశ ప్రజలు ఆలోచించుకోవాలి. ప్రజాస్వామ్యంలో నిరసనను తెలిపే హక్కుంటుంది. అయితే దానికి ఉచితానుచితాలుండాలనే సంస్కారం కూడ ఉండాలి. అధికార పక్షం మీద వ్యతిరేకత కంటే దేశ వ్యతిరేకతయే ఎక్కువగా తొంగిచూసింది. నిరసన చట్టబద్ధమే అయినా అది సరియైన వేదిక కాదని సొంత కూటమికి చెందిన కొందరు నేతలు ఎస్.పి. నేత అఖిలేష్ యాదవ్, టి.యం.సి. ఎంపీ బాబూలాల్ సుప్రియో, ఆర్.జె.డి. ఎంపి మనోజ్ ఝా, శివసేన ఎంపి అరవింద్ సావంత్‌లు ముఖాలు చాటేశారు. ఇలాంటి నిరసనలను కట్టిపెట్టమని హెచ్చరించారు. బి.యస్.పి. అధినేత్రి మాయావతి, వై.యస్.ఆర్. నేత జగన్‌లు కూడ ప్రతిపక్షీయుల హేయమైన చర్యను ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదొక అవాంఛనీయ ఘటన. ఏ నిరసనకైనా సమయాసందర్భాలుండాలి. ఇలాంటి దేశద్రోహక చర్యలు చేసేవారిని అసలు చట్ట సభలలోకి అడుగుపెట్టకుండా చేయాలి.

అలాగే భారతదేశీయులందరికీ పార్లమెంటు ఉభయ సభలు అత్యంత పవిత్రమైనవి. అందులో పాల్గొనే ప్రతినిధులకు కొన్ని నియమనిబంధనలుంటాయి. వాటిని పాటించడం సంస్కారం, హుందాతనంగా ఉంటుంది. ఉల్లంఘించడం కుసంస్కారం. పార్లమెంటులో ముందుగానే యోజనా బద్ధంగా 8 మంది మహిళా ఎంపీలు ప్రధాని స్థానాన్ని చుట్టుముట్టి దాడి జరిగే సన్నివేశానికి పథకం వేశారని వెల్లడైంది. దీన్ని సభ్య సమాజం అంగీకరించదు. ఇది అవాంఛనీయ ఘటన . లోక్ సభ స్పీకరుకు తగిన గౌరవాన్నివ్వకుండా "యార్" అంటూ పిల్లి భాషలో మాట్లాడుతూ జోకరులా వ్యవహరించడం కూడ హేయమైన చర్యయే. భారత సైనిక దళాల మాజీ ప్రధాన అధికారి జనరల్ ఎం.ఎం.నరవాణె రాసిన పుస్తకం, ఇంకా ముద్రణ కాలేదు. ముద్రణకు కావలసిన చట్టపరమైన నియమాలింకా కొనసాగుతున్న సమయంలోనే పార్లమెంట్ లోకి ప్రతిపక్ష నేత పుస్తకాన్ని తీసుకురావడం, సభలో దానిని ప్రదర్శించడం అందులోని విషయాలను చదివి వినిపించడం వంటి చర్యలన్నీ పార్లమెంట్ నియమాలనుల్లంఘించడమే. అటువంటి విషయాలనుల్లేఖించాలనుకుంటే సభాపతికి చెప్పి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ముద్రణ కానివి లోపలికే తీసుకురాకూడదు. తేవాలన్నా అనుమతి ఉండాలి. ఇవేమీ లేకుండా నియమాలనుల్లంఘిస్తూ చట్ట సభలలో ప్రతిపక్షనేత వ్యవహరించడం సముచితమేనా? బడ్జెట్ పై చర్చ జరగవలసిన సమయంలో తలతోకా లేని ఇలాంటి ఘటనలు, తాడిచెట్టు ఎందుకెక్కావురా అంటే దూడ మేత కోసం అన్న చందాన ఉంది. ఏది యేమైనా పార్లమెంటు చరిత్రలోనే ఇదొక చీకటి అధ్యాయం. ప్రజాస్వామ్య వాదులు ముక్త కంఠంతో ఖండించాలి. పార్లమెంటు నియమాలను ప్రజాస్వామ్య విలువలను ముమ్ముందైనా సరే పరిరక్షిస్తారని ఆశిద్దాం!! ★

ముఖ చిత్రకథనం

# వేసవి సెలవులు
# బాలల వికాసం

- డా॥ అన్నదానం వేం.సుబ్రహ్మణ్యం



ఏప్రిల్ మాసం వస్తే చాలు పిల్లలంతా వార్షిక పరీక్షల హడావుడిలో ఉంటారు. ఆ తరువాత సుమారు నెల పదిహేను రోజుల పాటు సెలవులే. అయితే పిల్లల్లో నూ పెద్దల్లోనూ సెలవుల్లో యేం చేయాలనే ఆలోచనలు ఏప్రిల్ నుండే మొదలవుతాయి. ఒక వేళ ఊరు వెళ్ళాలనుకుంటే రైలు రిజర్వేషన్ల హడావుడి. పిల్లలకు కూడ మంచి ఆటవిడుపు. సంవత్సమంతా చదువుల్లో మునిగి పోయింటారు. మధ్యలో దసరా, సంక్రాంతి సెలవులు వచ్చినా, ప్రాజెక్టు వర్కు పేరుతో తీరిక లేకుండా చేస్తారు. ఇటు తల్లిదండ్రులు, పిల్లలు కూడ కంప్యూటర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవటం, నోటు పుస్తకంలో కాపీ పేస్టు చేసుకోవడంతో ప్రాజెక్టు వర్కు పూర్తి చేసి మమ అనిపించుకోవడంతో సరి.

అసలు వాస్తవానికి బాలలు వికాసం చెందడానికి



వేసవి సెలవులెంతో దోహదపడతాయి. సెలవులను వినియోగించుకునే యోజనే తక్కువగా ఉంటోంది. బాలల మనసు మీద ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా హాయిగా కాలం గడిపే రోజులవి. ఈ సమయంలో మనోమయకోశం వికాసం చెందడానికి సమయ మెక్కువ వినియోగించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే శారీరకంగా ఆరోగ్య సంపదను పెంపొందించుకోవడానికి, క్రీడలకు ప్రాధాన్యత నిస్తుండాలి. బుద్ధి చురుకుగా పనిచేయడానికి, మనస్సు ఉల్లాసంగా ఉండటానికి, చిత్త స్థయిర్యానికి కావలసిన కార్య క్రమాల్లో పాల్గొనేలా ఆలోచనలు చేసుకోవాలి.

వేసవి వస్తే చాలు చాల పాఠశాలలు సమ్మర్ క్యాంప్స్ పెడుతుంటాయి. ప్రభుత్వం తరపు నుండి కూడ గేమ్స్ కోచింగ్ సెంటర్లను నడిపిస్తుంటారు. వాటిల్లో బాలబాలికలు పాల్గొని వాటిని వినియోగించుకో వచ్చు. అయితే సమయం ఎక్కువగా ఉంటుంది కాబట్టి మన మానసిక వికాసాన్ని సంకుచితం చేసుకోకూడదు. 6 సం॥ల నుండి 16 సం॥ల వయస్సు వరకు గ్రహణ శక్తి అధికంగా ఉంటుంది. ఏ విషయాన్నైనా సులభంగా గ్రహించగలిగే శక్తి, సామర్థ్య నైపుణ్యాలుంటాయి. కాబట్టి తగినంతగా విషయాన్నందించే ప్రయత్నం చేయాలి. బాలల్లో బహుముఖ ప్రజ్ఞా లక్షణాలుంటాయి. వాటిని వికసింప చేసుకునే ప్రయత్నం సరిగా జరగక అవి అంతరించి పోతుంటాయి. అందువల్ల వేసవి సెలవులకు ఒక ప్రణాళిక రూపొందించుకోవాలి. ఒత్తిడి లేకుండా కార్యక్రమాలుండాలి. అయితే ప్రతి కార్యక్రమం గుణ వికాసాన్ని కలిగించేలా ఉండాలి. బాలలకు ఇష్టమైన కార్యక్రమాలుండేలా చూస్తే శ్రద్ధగా భాగస్వాములవుతారు. పాఠశాలలున్న రోజులలో వ్యాయామానికి గానీ, ఆటలకు గానీ తగిన సమయ ముండదు. అలాగే లలిత కళల పట్ల ఆసక్తి ఉన్నా వాటి అభ్యాసానికి తగిన సమయం లభించదు. దీని కారణంగా బాలల్లో అంతర్నిహితంగా ఉన్న శక్తులన్నీ అణగారి పోయి క్రమేపి అంతరించిపోతాయి. వాటిని వికసింపజేసుకోవడానికి వేసవి సెలవలే అనుకూలమైనవి. అనుకూల సమయంకూడ. విద్యార్థి సమగ్రంగా వికసించాలి. కొన్ని స్కూల్సు నడిపే సమ్మర్ క్యాంప్స్ లో థియరీ బాగానే ఉంటుంది. కాని ప్రాక్టికల్ వర్క్ మాత్రమే బహుతక్కువగా ఉంటుంది. ప్రాక్టికల్ వర్క్ బాగా ఉండే సమ్మర్ క్యాంప్‌ను సెలెక్ట్ చేసుకోవాలి. ఏదో

కాలక్షేపం కోసం ఏదో ఒక క్యాంపుకు వెళ్ళడం కాదు.

శ్రీ సరస్వతీ విద్యాపీఠం కూడ వేసవిలో బాల బాలికల కోసం సంస్కార సాధనావర్గను ప్రతి సం॥రం నిర్వహిస్తుంటుంది. రమారమి 50 సం॥రాల నుండి నిర్వహిస్తున్నారు. ఇందులో బ్రాహ్మీ ముహూర్త కాలంలోనే నిద్ర లేపడంతో కార్యక్రమాలు ప్రారంభమై మధ్య మధ్యలో విరామమిచ్చు కుంటూ వివిధ కార్యక్రమాలు మరియు ప్రత్యేక శిక్షణ, ప్రత్యేకంగా నిర్వహిస్తుంటారు. యోగాభ్యాసం, వ్యాయామం, క్రీడలు, ప్రత్యేక ఆకర్షణ. ఇవి శారీరకంగా సాధన చేస్తారు. వక్తృత్వము (డిబేట్), వ్యాస రచన (ఎస్సే రైటింగ్), లలో ప్రత్యేక తర్ఫీదునిస్తారు. దీంతో పాటు, తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలలో కమ్యూనికేషన్ స్కిల్స్, వాక్‌నైపుణ్యాలు పెరగడానికి కావలసిన శిక్షణ ఉంటుంది. విశేషించి బాలల్లో అంతర్నిహితంగా ఉన్న కళలను గుర్తించి తగిన రీతిలో ఏక పాత్రాభినయాలు, నృత్యాలు, అభినయగీతాలు, నాటికలు, జానపద కళారూపాల్లో విద్యార్థులకు కోలాటం, చెక్కభజన వంటి కార్యక్రమాలు నేర్పిస్తూ వారిలో దాగి ఉన్న కళలను వికసింపజేస్తూ సంస్కారాలను కలిగించే ప్రయత్నం చేస్తూంటారు. వీటితో పాటు మంచి దేశభక్తి పాటలను నేర్పిస్తారు. మహా పురుషుల జీవిత చరిత్రలను, కథలను, ఉపన్యాసాల రూపంలో చెప్పి ఆలోచనా పరులుగా తీర్చిదిద్ది మంచి మార్గంలో నడవడానికి కావలసిన బాటలను వేస్తారు. తగిన బీజాలను నాటుతారు. దేశభక్తులుగా తీర్చిదిద్దుతారు. వాళ్ళ చేత కూడ కథలను చెప్పించి సభా భీతిని తొలగింపజేయడానికి మాటల్లో స్పష్టత అలవడటానికి కావలసిన రీతిలో పాఠ్య ప్రణాళికలను రూపొందిస్తారు. విశేషించి వికాసంతో కూడిన క్యాంపు కావడంతో సహజీవనము, సహచర్యము అలవడుతుంది. సత్సాంగత్యం కారణంగా మానసిక బలహీనతలు తొలగిపోయి, ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. తన పనులను తామే చేసుకునే స్థాయికి పిల్లలు ఎదుగుతారు. అక్కడి వాతావరణం కారణంగా కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం కలుగుతుంది. తెలుసుకోవాలనే జిజ్ఞాస పెరుగుతుంది. అన్ని కార్యక్రమాలు సమయానికి వాళ్ళు ప్రారంభిస్తూ సమయపాలన (పంక్చువాలిటి) అలవాటు చేస్తారు. టైం మేనేజ్‌మెంట్ అవగాహనను కూడ కలిగిస్తారు. శిశుమందిర్ నిర్వహించే సంస్కార సాధనావర్గలో ప్రతియేటా వందల సంఖ్యలో బాలబాలికలు పాల్గొని ప్రయోజనాన్ని పొందారు.

ఈ వర్గల్లో పాల్గొని సంస్కారాన్ని, దేశభక్తిని



అలవరచుకున్నామని కమ్యూనికేషన్నును, పెంచుకున్నామని గుండెమీద చేయి వేసుకుని చెప్పే విద్యార్థులెందరో ఉన్నారు.

సమ్మర్ క్యాంప్‌కు పంపిస్తే బాలబాలికలలో వికాసం కలుగుతుంది. ఇంటి వద్దనే ఉంటే టి.వి.కో, సెల్‌ఫోన్‌కో, ట్యాబ్‌కో అలవాటు పడి బుల్లితెరకో అలవాటుపడి కళ్ళజబ్బులను తెచ్చుకుంటారు. మనో బుద్ధుల ఆలోన పరిమితమై పోతోంది. ఇతరులతో సంభాషణలు తగ్గిపోతాయి. వ్యాయామాలు లేక ఊబకాయాలు పెరిగిపోతాయి. కాబట్టి సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం మంచిది. ఒత్తిడి లేని విధంగా సమయాన్ని గడపడానికి ఆలోచన చేయాలి. సెల్ ఫోన్‌కి, వీడియో గేమ్స్‌లకు దూరంగా ఉండాలి.

ఈ రోజుల్లో పుస్తక పఠనం తగ్గిపోతోంది. టెక్స్ట్ బుక్ పరిజ్ఞానము, కంఠస్థ జ్ఞానము తప్ప మరే యితర విజ్ఞానమూ ఉండటం లేదు. మహా పురుషుల ఆత్మ కథలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన గ్రంథాలు, ఆంగ్లము, మరియు మాతృభాషలలో చదివే అలవాటు చేయడం మంచిది.

# దేశ గౌరవం

స్వామి రామతీర్థ ఒకసారి జపాన్ వెళ్ళారు. ఒక నగరం నుండి మరొక నగరానికి రైల్లో ప్రయాణిస్తున్నారు. ఆ రోజుల్లో ఆయన ఫలాహారమే స్వీకరిస్తుండేవారు. రైల్లో పోతున్నప్పుడు ఒకనాడాయనకు పండ్లు ఎక్కడా దొరకలేదు. స్వామీజీకి బాగా ఆకలి అవుతున్నది. ఒక స్టేషనులో రైలు ఆగింది. స్వామీజీ ఇటూ అటూ చూశారు. పండ్లు ఎక్కడా కనిపించలేదు. ఆయనా నోటివెంట తటాలున ఈమాటలు వచ్చాయి 'జపానులో పండ్లే లేవు. బహుశా ఇక్కడ పండ్లకు కరువేమో' స్వామీజీ పెట్టెకు ఎదురుగా నిల్చుని వున్న ఒక యువకుడు ఇది విన్నాడు. పరుగెత్తుకొని వెళ్ళాడు. స్టేషన్ బయటినుండి ఒక పండ్ల బుట్ట కొనుక్కొని వచ్చి స్వామీజీ వద్ద ఉంచి, ఇలా చెప్పాడు 'ఈ పండ్లు తీసుకోండి. మీకు ఇవి కావాలికదా'

స్వామీజీ పండ్లు తీసుకొని ధర చెల్లించబోతే ఆ యువకుడన్నాడు, 'నేను మీకు కానుకగా ఇస్తున్నాను. వీనికి విలువలేదు' స్వామీజీ పండ్ల విలువను తీసికోమని వత్తిడి చేశారు. ఆ యువకుడు అప్పుడన్నాడు, 'మీరు వాటి విలువ చెల్లించదల్చుకుంటే నాదొక విన్నపం వుంది. మీ దేశానికి తిరిగి వెళ్ళిన తరువాత జపానులో పండ్లకు కరువేర్పడిందని దయచేసి ఎవరితోను చెప్పకండి' 'స్వదేశ–గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ విధంగా వ్యవహరించే యువకులు గల దేశం నిజంగా ధన్యం' అని స్వామీజీ అన్నారు. ★

---

మానవ సంబంధాలు, ఆత్మీయతా బంధాలు, కుటుంబ సంబంధాలు పెరగడం కోసం బంధువుల ఇళ్ళకు వెడుతుండటం, బంధువులను ఇంటికి ఆహ్వానిస్తుండటం, లేదా అందరూ కలిసి చారిత్రక పుణ్యక్షేత్రాలకు వెళ్ళి రావడం జరుగుతుండాలి. దానివలన బాలలు మానసికంగా దృఢవంతులవుతారు. ఆత్మహత్యలు, డ్రగ్సు, దురలవాట్ల వంటివి దరి చేరవు సరిగదా మంచి అలవాట్లతో పెరిగి పెద్దవారవుతారు. క్రమశిక్షణా యుతులవుతారు.

ఏదో ఒక సమ్మర్ క్యాంప్ అని కాకుండా ఏ సమ్మర్ క్యాంప్‌కు వెడితే ప్రయోజనముంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మంచిది. గత 50 సం॥రాలు పైగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్వహిస్తున్న సంస్కార సాధనావర్గ మీ పిల్లలకకు స్వాగతం పలుకుతోంది. పిల్లలకు మంచి చదువు–సంస్కారం అందిద్దాం! పిల్లల మంచి భవిష్యత్తుకు బాటలు వేద్దాం! ★

గురువులను వారి సమక్షమున ప్రస్తుతింపవలెను. మిత్రులను, బంధువులను వారి పరోక్షమున ప్రశంసించవలెను. – శ్రీ రామాయణము



**కరీంనగర్:–** విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్–న్యూ ఢిల్లీ ద్వారా దేశ వ్యాప్తంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు నిబంధ ప్రతియోగిత (వ్యాస రచన) పోటీలు నిర్వహింపబడుతున్న సందర్భంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రధానాచార్యులు మాట్లాడుతూ కరినగర్ పాఠశాలకు శిశు వర్గలో మల్లగల్ల సాన్విక 5వ, బాల వర్గలో–బొల్లి ఆదిత్య 7వ ప్రథమ స్థానం సాధించారన్నారు. విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణచందర్, గట్టు రాంప్రసాద్ తదితరులు అభినందనలు తెలియజేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. ★



**జైపూర్:–** విద్యా భారతి విద్వత్ పరిషత్ అఖిల భారతీయ బైఠక్ మార్చి 21,22 తేదీల్లో జరిగింది. రాజస్థాన్ లోని జైపూర్ వేదికగా జరిగిన ఈ బైఠక్ లో విద్యా భారతి అఖిల భారతీయ అధ్యక్షులు రవీంద్ర కనేరియా గారు, ఉపాధ్యక్షులు దూసి రామకృష్ణారావు, తెలంగాణ ప్రాంతం నుంచి డా. అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి, దాత మహర్షి పాల్గొన్నారు. ఇక ఆంధ్ర ప్రాంతం నుంచి మల్లికార్జున్, బాలాజీ పాల్గొన్నారు. ఇక..తమిళనాడు నుంచి డా॥ పద్మ, కేరళ నుంచి గణేష్, కర్నాటక నుంచి రాఘవేంద్ర పాల్గొన్నారు. ★

---

**గట్టుప్పల్:–** గట్టుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాధమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన తేరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్ పాఠశాల అభివృద్ధి కోసం 5 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. పాఠశాల యాజమాన్యం తరుపున వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేశారు. ★



---

## బాలవికాస కేంద్రాలను విస్తృత పరచాలి..!!




**సాలూరు:–** శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలలో నిర్వహిస్తున్న బాలవికాస కేంద్రాలను మరింత విస్తృత పరచాలని విద్యా భారతి ఆంధ్ర ప్రదేశ్ ప్రాంత కార్యదర్శి ప్రతాప సింహా శాస్త్రి అన్నారు. మరిపల్లి గ్రామంలో శ్రీ బాలవికాస కేంద్రాల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప సింహ శాస్త్రి మాట్లాడుతూ .. ఏజెన్సీ కేంద్రాలు, తీర ప్రాంత గ్రామాలలో సంస్కార కేంద్రాలు నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. సంస్కార కేంద్రాల ద్వారా సమాజంలో గొప్ప మార్పు వస్తుందని వివరించారు. విజయనగరం విభాగ్ అధ్యక్షులు తోట శ్రీధర్ మాట్లాడుతూ.. బాలవికాస కేంద్రాల నిర్వాహకు లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శైక్షణిక్ ప్రముఖ్ కృష్ణమోహన్, సువ్వాడ రామకృష్ణ, పొట్నూరు రమణ, వెంకటరమణ, గౌరీ నాయుడు, సూర్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ★

---



**మిర్యాలగూడ :–** శ్రీ సరస్వతీ శిశుమందిర్ మిర్యాలగూడ పాఠశాలలో మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ★

పద్యం-పరమార్థం

# కుచేలుడు కుబేరుడు కావాలి!



✍ ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి

**తె**లుగు నేర్చుకోవడానికి పూర్వం **పెద్దబాలశిక్ష** అనే గ్రంథం ఉండేది. అది వీధి బళ్లల్లోనే కాదు, దేవాలయాల ప్రాంగణంలో, స్వాతంత్ర్యం రాక పూర్వం ఉన్న సర్కారు బళ్లల్లోనూ ఉండేది. పంతుళ్లు (పండితులు అనే పదంలోని 'డి' అనే అక్షరంలోపిస్తే పంతులు అయింది) తెలుగు, సంస్కృతి, చరిత్ర మొదలైన అంశాలన్నింటికి పెద బాలశిక్ష మీదనే ఆధారపడేవారు.

అందులో నీతిని బోధించే శతక పద్యాలతో పాటు, కొన్ని చిత్ర-విచిత్ర పద్యాలుండేవి. అవన్నీ ఆసక్తి పెంచి పద్యాలు నేర్చుకోవడానికి మూలాధారంగా నిలిచేవి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రాథమిక విద్యలో ఎన్ని తెలుగు వాచకాలు వచ్చినా అవియేవీ పెద్దబాలశిక్ష ముందు దిగదుడుపే అని విజ్ఞులంటున్నారు.

ఈ చిత్ర-విచిత్ర పద్యాలతో పొడుపు పద్యాలు చెప్పుకోదగ్గవి. జన వ్యవహారంలో పొడుపు కథలుంటాయి.

- **అమ్మ అంటే దగ్గరికి వస్తాయి**
  **నాన్న అంటే దూరం పోతాయి (పెదవులు)**
- **నల్లటి చెరువుల**
  **ఎఱ్ఱని తమర (ప్రమిద-దీపం)**
- **రసరసాలు దిన్న**
  **రాజు కడుపున పేగుల్లేవు (కంచం-పళ్లెం)**
- **నల్లటి గుంజమీద**
  **నలుగురు దొంగలు (లవంగం పుల్ల)**
- **గుడిచుట్టు నల్లన**
  **గుడిలోన తెల్లన (అన్నం కుండ)**

తెలుగు రాష్ట్రాలలో ఇటువంటి పొడుపు కథలు ఏడెనిమిది వేల వరకుంటాయి అని అంచనా. **దీని భావమేమి తిరుమలేశ! మాటనొక్కమాట ముద్దుకృష్ణ!** అనే మకుటాలతో వందలకొలది పద్యాలు వచ్చినై. పొడుపు పద్య శతకాలుగా -మకుటం పేరిట కూడా శతకాలుగా ఇవి ప్రసిద్ధి పొందినై.

**ఆకసమున నుండు నది పక్షియాకాదు**
**తోక కలిగియుండు మేక కాదు**
**త్రాడు కలిగియుండు తలపయెద్దును కాదు**
**దీని భావమేమి తిరుమలేశ!**

ఇలా ఉంటాయి పొడుపు పద్యాలు; దీనికి విడుపు **గాలిపటం** వివరించాల్సిన అవసరం లేదు. ఇంత సులభంగా ఉంటాయి. పొడుపుకథలపై పరిశోధన చేసిన వారు వీటి ప్రయోజనాలను వివరించారు.

**లోకజ్ఞానం, శాస్త్రవిషయ పరిజ్ఞానం, క్రీడాసక్తి , ఆలోచనాశక్తి, జ్ఞాపకశక్తి, వాచకశక్తి, సమన్వయశక్తి, జిజ్ఞాస, ఏకాగ్రత, విచిత్ర వాగ్వ్యవహారం, మానసిక వికాసం, రహస్య గోపనం .... వంటి అనేక ప్రయోజనాలున్నాయన్నారు.**

పెద బాలశిక్షలో ఉన్న పొడుపు పద్యాలలోని కొన్ని పద్యాలు ఇప్పటికీ పెద్దవాళ్లు చెబుతుంటారు. ఇట్లన్నా మాతృభాష మీద మమకారం పెంచాలని మనుమలకూ -మనుమరాళ్ళకూ వారు చెబుతూ ఉంటారు. అలాంటి పద్యాల్లో ఒకటి వివరించుకొందాం!

సీ॥ **నారీలలామ! నీపేరేమి చెపుమన్న**
**తమిమీర నెడమ నేత్రంబు చూపె,**
**మత్తేభయాన! నీమగని పేరేమన్న**
**తనచేత జీరవస్త్రంబు చూపె,**
**వెలది! నీ కేమైన బిడ్డలా చెపుమన్న**
**కర మొప్ప మింటి చుక్కలను చూపె,**
**కుటిలకుంతల! నీదు కులము నామంబన్న**
**పంజరంబున నున్న పక్షి జూపె.**

గీ॥ **ప్రభువు మీకెవ్వరన్న గోపకుని జూపె**
**ధవుని వ్యాపారమేమన్న దండమిడియె,**
**చతురమతులారా! యీ ప్రౌఢ జాణతనము.**

**తెలిసి కొనరయ్య! బుద్ధికౌశలము మెఱయ.**

ఈ పద్యంలో ఆరు ప్రశ్నలున్నాయి. ఆ ఆరింటికి సమాధానములున్నాయి. ప్రశ్నలను పొడుపులంటారు. సమాధానాలను విడుపులంటారు. నారీలలామ, మత్తే భయాన, వెలది, కుటిల కుంతల! అనే ఈ పదాలు ఆ మహిళ సంబోధించిన పదాలు.

నీపేరేమిటో చెప్పమ్మా అంటే ఆమె తన ఎడమకన్ను చూపించింది. సైగలతోనే సమాధానం చెబుతుందన్న మాట. అంటే ఆమెపేరు **వామాక్షి** అని గ్రహించాలి.

నీ భర్త పేరేమిటో చెప్పుతల్లీ అంటే తన చేతితో పట్టుకొని చిరిగిన చిన్న పాత వస్త్రాన్ని చూపించింది. అంటే ఆమె భర్త కుచేలుడని తెలుసుకోవాలి.

నీకు బిడ్డలు (సంతానం:ఆడా-మగ) ఎంతమంది జననీ అని అడిగితే చెయ్యి అలా తిప్పి ఆకాశంలోని చుక్కలను చూపించింది. ఆకాశంలో కోట్లకొలది నక్షత్రాలుంటాయి. అయితే ఈ నక్షత్రాలన్నీ ఇరవైయేడు (27 వర్గాలు లేదా కుటుంబాలు) విభాగాలుగానే ఉంటాయి. అవి అశ్వనీ నక్షత్రం నుండి రేవతి నక్షత్రం వరకన్నమాట. అంటే ఆమె సంతానం 27 మంది.

నీకులమేమిటమ్మా అని అడిగితే అక్కడే పంజరంలో ఉన్న పక్షిని చూపించింది. పక్షిది అండం ఒక జన్మ, రెక్కలతో వికసించేది మరోజన్మ. అందుకే దానిని ద్విజ అంటారు. ద్విజులకు పుట్టుక మొదటి జన్మగా, ఉపనయనం రెండో జన్మగా భావిస్తారు. అంటే బ్రహ్మజ్ఞానం కలిగిన బ్రాహ్మణులమని అర్థం చెప్పిందా దేవత.

మీకు రాజెవరని అడిగితే, శ్రీకృష్ణుని చిత్రాన్ని చూపించింది. మీ భర్త గారి వృత్తి యేమిటంటే నమస్కరించింది. అంటే దేవునికి దండం పెట్టే పని అన్న మాట. అంటే పౌరోహిత్యమని గ్రహించాలి.

భక్త కుచేలుని ఇంటి దృశ్యాన్ని బొమ్మగట్టించిందీ పద్యం. ఈ పద్యం వ్రాసినవారెవరో మనకు తెలియడం . అతను అనామకుడే అయినా పరమపూజ్యుడు; చేయేత్తి దండం పెడతాం! పాద ప్రమాణం చేద్దాం!

ఇటువంటి ఈ కుటుంబాలను ఆదరించాలి. ఆదరించి సకల సౌభాగ్యాలు కలిగించిన కృష్ణమూర్తు లందరూ మహాత్ములుగా ముందుకు రావాలి. సంఘం చెప్పే కుటుంబ ప్రబోధాన్ని గుర్తుకు తెచ్చుకొని ఈ కుటుంబాలు వికసించేందుకు మరి మనమందరం కృషిచేద్దాం ! ★



**వాల్మీకినగర్:-** శ్రీ సరస్వతి శిశు విద్యా మందిర్ పాఠశాలలో మార్చి 8వ తేదీన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు అదేవిధంగా సంఘ కార్యకర్తలు, విద్యాపీఠ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య వక్త శ్రీ ఆలే శ్యాం కుమార్, ముఖ్య అతిథి శ్రీ రచిత్ పాటక్ గారు, చార్మినార్ బాగ్ సంఘాచాలక్ శ్రీ సచిన్ పాల్గొన్నారు. ★



**పామిడి:-** శ్రీ సరస్వతీ శిశుమందిర్ పామిడి పాఠశాలలో ఘోష్ లో పాల్గొన్న విద్యార్థులు. ★

విజ్ఞానం

# పోతన భాగవతము

## వైజ్ఞానిక అంశాలు



✍ ఉపద్రష్ట లక్ష్మణసూరి

**ప్రవేశనం :-**

వ్యాస మహర్షి సంస్కృతంలో రాసిన శ్రీమద్భాగవతం తెలుగులోకి అనువదించి మధుర ధారతో అమృతమయం చేసిన మహాకవి బమ్మెర పోతన.

భారతదేశంలో వెలువడిన భాగవతాలన్నీ పోతన తెలుగు భాగవతం తర్వాత రాసినవే. పోతన గూర్చిన పద్యాలు గద్యాలు అన్ని తెలుగువారి నాలుకలపై నాని నాని గుండెలలో మాగి మాగి రసానుభూతి కలిగిస్తాయి. ఉర్రూతలూగించే ఛందస్సులతో, కందముల అందములతో, ఆటవెలదుల నృత్య భంగిమలతో, తేటగీతుల మధుర గానాలతో, ఉత్పలమాల, చంపకమాల భావ పరిమళాలతో, మత్తకోకిల కమ్మని స్వర ప్రసారాలతో, సీసముల నడకలతో, ఉపమా, అర్థాలంకారాల శబ్దాలంకారాలతో, భాగవతంలోని 12 స్కందాలు భక్తి, వేదాంతం జ్ఞాన, విజ్ఞాన పరిమళాలతో- **భారతీయ జ్ఞాన పరంపర** - ప్రవాహాన్ని పోతన తెలుగు సాహిత్యం ద్వారా తెలియపరిచారు.

**వైజ్ఞానిక అంశాలు :-**

పోతన భాగవతం కేవలం భక్తి గ్రంథమే కాక ప్రకృతి వర్ణన, జంతు, వృక్ష శాస్త్రాలు, పర్యావరణ పరిరక్షణ, పిండ ఉత్పత్తి శాస్త్రం,కాస్మాలజీ, ఆస్ట్రానమీ, లాంటి ఎన్నో వైజ్ఞానిక అంశాలను అందించిన విజ్ఞాన కోశంగా పరిగణించవచ్చు.

విజ్ఞాన శాస్త్రానికి మూలం ప్రశ్నించడం అలా పోతన అనేక సందర్భాలలో విశ్వం ఎలా? ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? ఎవరి చేత? ఎవరి వల్ల ఆవిర్భవించిందో అంటూ అనేక పద్య గద్యాల ద్వారా ప్రశ్నించారు. విశ్వ ఆవిర్భావానికి దేవుడు కారణమైతే ఆ దేవుడు ఉన్నాడా? అంటూ ప్రశ్నించిన శాస్త్రీయ దృక్పథం గల కవిగా, తెలుగు సాహిత్యం ద్వారా భారతీయ జ్ఞాన పరంపరను మనకందించిన మన భారతీయుడు.

**కలడందురు దీనుల యెడ**
**గలడందురు పరమయోగి గణముల పాలిం**
**గలడందురన్ని దిశలను గలడు కలండనేవాడు**
**కలడో? లేడో?**

ఉన్నాడు ఉన్నాడు అని రూఢిగా చెబుతున్నా భగవంతుడు నిజంగా ఉన్నాడా? లేడా? అని ప్రశ్నించిన కవి.

పోతన తన భాగవతాన్ని శ్రీ కైవల్య పదంబు జేరుటకై చింతించెదన్(1-1) అని మొదలుపెట్టారు. కైవల్యం అంటే మరొక దాని ప్రమేయం లేనిది. మరొకదాన్ని కోరనిది. తనంతట తానుగా ఉండగలిగింది. కైవల్యం అంటే మోక్షం ఆత్మ, పరమాత్మలో కలవడం. మానవుని గమ్యం కైవల్యం. అంటే దేనితోను పోల్చలేని స్థితికి చేరడం. (Absolute) భౌతిక శాస్త్రంలో (Physics) ఉన్నది అంతా సాపేక్షమే (Relativity) ఎంత చిన్న విషయమైనా, పెద్ద విషయమైనా, మరొక దాని ప్రసక్తి లేకుండా, మరొక దానితో పోల్చకుండా చెప్పడానికి వీలు లేదు. అంటే అంతా సాపేక్షమే. కైవల్యం కాంతి వేగం 3*10^8 మీటర్ పర్ సెకండ్ లాంటిది. మిగిలిన వేగాలన్నీ కాంతి వేగంతో పోల్చడమే సాపేక్షం.

మొదటి స్కందములో కథ ప్రారంభంలో ఎవరి వలన ఈ విశ్వానికి (Universe), సృష్టి (Creation), స్థితి (Preservation), లయ (Dissolution) ఏర్పడుతూ ఉంటాయో ఆ పరాత్పరునికి ప్రతినిత్యము స్తుతి చేస్తున్నాను, అంటూ ప్రారంభించారు. విశ్వం సృష్టి, విశ్వం యొక్క ఆవిర్భావం స్థితి, విశ్వం యొక్క నిర్వహణ, విలయం అంటే విశ్వం యొక్క అంతం ఈ మూడు ప్రక్రియలు ఓ నిరంతర చక్రాన్ని పోలి ఉన్నాయి. ఈ ప్రక్రియ ఆధునిక సిద్ధాంతాలైన Cyclic Universe Model, Expanding Universe Theory, Big Bang Theory పోలిక కలిగి ఉంది. ఈ

అనంత విశ్వం ఒక పరమ పురుషుడి (Gravitational Force) ఆధీనంలో నడుస్తోంది. పరమ పురుషుడు ఒక్కడే ఈ లోకాలను సృష్టిస్తూ, రక్షిస్తూ, అంతం చేస్తూ ఉంటాడు (Energy).

పోతన అనేక సందర్భాలలో విశ్వ ఆవిర్భావానికి సంబంధించిన మూల సూత్రాలను భక్తి తత్పరతను కలిగించే బ్రహ్మ, విష్ణుమూర్తి, మహేశ్వరుడు మూల కారకులు అంటూ అనేక చోట్ల వివరించారు. ఈ వివరణ నేటి విశ్వ ఆవిర్భావ శాస్త్రానికి పోలిక కలిగి ఉంది.

**సీ॥ విశ్వజన్మస్థితివిలయంబు లెవ్వని వలన నేర్పడు**
**ననువర్తనమున**
**వ్యావర్తనమునఁ గార్యములం దభిజ్ఞుఁడై తాన రా**
**జగుచుఁ జిత్తమునఁ జేసి**
**వేదంబు లజునకు విదితముల్ గావించె నెవ్వడు**
**బుధులు మోహింతు రెవ్వ**
**నికి నెండమావులు నీటఁ గాచాదుల నన్యోన్యబుద్ధిఁ**
**దా నడరునట్లు**

**ఆ. త్రిగుణసృష్టి యెందు దీపించి సత్యము భంగిఁ దోఁచు**
**స్వప్రభానిర స్త**
**కుహకుఁ డెవ్వఁ డతనిఁ గోరి చింతించెద, ననఘు**
**సత్యుఁ బరుని ననుదినంబు.**

ఎవనివల్ల ఈ విశ్వానికి సృష్టి, స్థితి, లయలు ఏర్పడుతుంటాయో, ఎవడు సర్వతోముఖమైన కార్య నిర్వహణలో సమర్థుడో, ఎవడు సమస్తానికీ రాజై విరాజిల్లుతుంటాడో, ఎవడు సంకల్పమాత్రం చేతనే బ్రహ్మదేవునికి వేదాలన్నీ తేటతెల్లం చేశాడో, ఎవని మాయకు పండితులు సైతం లోబడిపోతారో, ఎవనియందు సత్వ, రజస్తమో గుణాత్మకమైన ఈ సృష్టి అంతా ఎండమావుల్లో, నీళ్లలో, గాజు వస్తువుల్లోలాగా అసత్యమై కూడ సత్యంగా ప్రతిభాసిస్తూ ఉంటుందో, ఎవడు తన తేజస్సుతో మాయను దూరంగా తొలగిస్తాడో, అనఘుడూ, సత్యస్వరూపుడూ అయిన ఆ పరాత్పరుని ప్రతినిత్యమూ స్తుతి చేస్తున్నాను.

**త. పరమపూరుషు డొక్కడాఢ్యుఁడు పాలనోద్భవ నాశముల్**
**సొరిదిఁ జేయు ముకుంద పద్మజ శూలి సంజ్ఞల**
**బ్రాకృత**
**స్ఫురిత సత్త్వ రజస్తమంబులఁ బొందు నందు శు**
**భస్థితుల్**
**హరి చరాచరకోటి కిచ్చు ననంత సత్త్వ నిరూఢుడై.**

**మొదటి స్కంధము**

ఈ అనంత విశ్వానికి అధీశ్వరుడైన పరమపురుషుడు ఒక్కడే. ఆయనే సత్వ రజస్తమో గుణాలను స్వీకరించి హరి, విరించి, రుద్రుడు అనే ముమ్మూర్తులు ధరించి ఈ లోకాలను రక్షిస్తూ, సృష్టిస్తూ, అంతం చేస్తూ ఉంటాడు. అందులో అనంత సత్యగుణ సంపన్నుడైన శ్రీహరి చరాచర ప్రపంచానికి అపార శుభాలను అనుగ్రహిస్తాడు.

**మ. అణువో కాక కడున్ మహావిభవుఁడో, యచ్ఛిన్నుఁడో,**
**ఛిన్నుఁడో,**
**గుణియో, నిర్గుణుఁడో యటంచు విబుధుల్ -**
**గుంఠీభవత్తత్త్వ మా**
**ర్గణులై యే విభుపాదపద్మ భజనోత్కర్షంబులం దత్త్వవీ**
**క్షణముం జేసెద రట్టి విష్ణుఁ బరమున్ సర్వాత్ము**
**సేవించెదన్.**

ఆ పరమాత్ముడు అణుస్వరూపుడా? లేక విశ్వమంతటా వ్యాపించిన మహా స్వరూపుడా? దేశకాలాదులచేత అపరిచ్ఛిన్నుడా? లేక పరిచ్ఛిన్నుడా? ఆయన సగుణుడా? లేక నిర్గుణుడా? అని పండితులు వ్యర్థమైన తత్వాన్వేషణము చేసిచేసి చివరకు ఏ భగవంతుని పాదపద్మాలను అతిశయంగా భజించడం ద్వారా తత్వస్వరూపాన్ని గుర్తిస్తారో అట్టి సర్వవ్యాపకుడూ, సర్వోత్కృష్టుడూ, సర్వాత్మకుడూ అయిన పరాత్పరుణ్ణి భజిస్తాను.

**శా. ప్రారంభాది వివేక మెవ్వ డొసఁగుం? బ్రారంభసంపత్తి కా**
**ధారం బెయ్యది? యేమి హేతువు? యదరం బే**
**స్వరూపంబు సం**
**సారానుక్రమ మూర్ఛనాభిపగిదిన్ సాగించె నెల్లప్పుడుం**
**భారం బెన్నఁడు లేదు! నీ మనువు దుష్ప్రాపంబు**
**వాణీశ్వరా!**

ఈ జగత్తుయొక్క సృష్టిని ప్రారంభించే విజ్ఞానం

(తరువాయి భాగం 16వ పుటలో...)

# ఆరు చరణాల వందేమాతరం

వందేమాతరం గీత చరణాలంటే భారతీయుల పోరాటాగ్నిని రగిలించిన చెకుముకి రాళ్లు. ఆ ఆరు చరణాలు గుండె గుండెలో జాతీయతను ఆవాహన చేసిన మహామంత్రాలు. అది కేవలం గేయం కాదు, వేయేళ్ల బానిసత్వం ఇంకానా, ఇక చాలు అని ఒక కలం వేసిన పెనుకేక. స్వాతంత్ర్య కాంక్షకు స్వాగత వచనం. అలాంటి వందేమాతరం గీతంలోని అన్ని చరణాలను ఇకపై జాతి మొత్తం కలసి పాడుకోవలసి ఉంటుంది. భారత జాతీయ కాంగ్రెస్ 1937 లో ఆ గేయం నుంచి కత్తిరించిన నాలుగు చరణాలను కలిపి మొత్తం ఆరు చరణాలను ఇక నుంచి ఆలపించాలి. 190 సెకన్లు లేదా మూడు నిమిషాల పది సెకన్ల ఆ గీతం వింటున్నప్పుడు సవినయంగా నిలబడాలని కొత్త నిబంధనలు చెబుతున్నాయి. ఇలాంటి ఒక ఆదేశం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి వెలువడడం ఎక్కువ మందికి సంతోషం కలిగించేదే. కొందరికి కంటగింపు కూడా. ఆ గొప్ప గేయం పుట్టి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని ఇటీవలనే భారతజాతి సగర్వంగా నిర్వహించుకున్నది. ఆ సందర్భంగానే ఇంతకాలం పాడుతున్న రెండు చరణాలు కాకుండా, ఆ మహా గేయాన్ని గౌరవించుకుంటు మహాకవి బంకించంద్ర రాసిన అన్ని చరణాలూ కలిపి పూర్తిగా ఆలపించాలన్న నిబంధనను ఫిబ్రవరి 6, 2026న కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. జనగణమన ఆలాపనకు ముందే వందేమాతరం గేయాన్ని ఆలపించాలి. సాధారణంగా జనగణమనను కార్యక్రమాల చివరన ఆలపించుకుంటాం. జాతికి ఆ రెండూ రెండు కళ్ల వంటివే. రెండూ స్ఫూర్తిదాయకాలే. ఇద్దరు మహాకవులు ఆధునిక భారతజాతికి అందించిన అక్షర ఆయుధాలే. స్వతంత్ర భారతికి అపురూప కానుకలే.

ప్రభుత్వం నిర్వహించే పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలలో ఈ గీతం ఇకపై పూర్తిగా ఆలపించాలి. రాష్ట్రపతి కార్యక్రమానికి హాజరైతే వారు వచ్చినప్పుడు, కార్యక్రమం ముగించుకుని వెళ్లినప్పుడు కూడా వందేమాతరం ఆలపించాలి. ఆకాశవాణి, దూరదర్శన్లలో రాష్ట్రపతి ప్రసంగానికి ముందు, వెనుక ఆ గీతం వినిపించాలి. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల కార్యక్రమాలకు కూడా ఇదే వర్తిస్తుంది. ఏదైనా ఊరేగింపులో జాతీయపతాకం ఉంటే, వెనుక వందేమాతరం వినిపించాలి.

దీని అర్థం జనగణమన అధినాయక జయహే గీతాన్ని ఆలపించనవసరం లేదని కాదు. ఆ గీతానికి ముందు వందేమాతరం ఆలపించడం లేదా, వాద్యగోష్టితో వినిపించాలి. పాఠశాలలలో ఈ గీత ఆలాపన అనివార్యం. తరగతుల ఆరంభానికి ముందే పాడుకోవాలి. రాజ్యాంగంలోని 51 ఏ (ఏ) అధికరణం జాతీయగీతాన్ని, జాతీయపతాకాన్ని గౌరవించాలని ఆదేశిస్తున్నది.

నవంబర్ 7,1875న (అక్షయ నవమి) బంకించంద్ర ఈ గేయం రచించారు. తరువాత ఆయన రాసిన ప్రఖ్యాత నవల 'ఆనందమఠం'లో ఈ గేయానికి చోటు కల్పించారు. జనవరి 24, 1950న భారత రాజ్యాంగ పరిషత్ ఈ గేయాన్ని అధికారికంగా జాతీయగీతంగా స్వీకరించింది.

## ఆరు చరణాల వందేమాతరం

**"గీతంలో నాలుగు చరణాలను తొలగించడం ద్రోహమే. ఇప్పటికి ఆ ఘోర తప్పిదాన్ని సరిదిద్దుకున్నాం. మొదట జాతీయగీతాన్ని విభజించారు. తరువాత దేశ విభజన జరిగింది"** అంటూ ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ కూడా వ్యాఖ్యానించిన సంగతి తెలిసినదే. చరిత్రలోని ఆ దురదృష్టకర క్షణాల మీద ఇది సరైన తీర్పు. ఆ నిర్ణయం కేవలం కవికీ, ఆయన కవితా సృష్టికీ జరిగిన అవమానం మాత్రమే కాదు, ఆ గీతమే స్ఫూర్తిగా సాగిన జాతీయోద్యమానికి సైతం అపచారం చేయడమే. కొత్త

నిబంధన ప్రకారం ఏ వ్యక్తి అయినా జాతీయ గీతాన్ని అవమానించినా, పాడేవారికి ఆటంకాలు కల్పించినా మూడేళ్ల వరకు జైలుశిక్ష అనుభవించవలసి ఉంటుంది. సినిమాలలో లేదా డాక్యుమెంటరీలలో వందేమాతరం గేయం వినిపిస్తే, తొక్కిసలాటను నివారించడానికి అప్పుడు మాత్రం లేచి నిలబడాలన్న నిబంధనను సడలించారు. వందేమాతర గేయాన్ని 1896 నాటి కలకత్తా కాంగ్రెస్ సమావేశాలలో సాక్షాత్తు గురుదేవ్ రవీంద్రనాథ్ టాగూర్ పాడారు. 1905 నాటి వారణాసి కాంగ్రెస్ సమావేశాలలో అన్ని సామాజిక, ఉద్యమ సందర్భాలకు పాడాలని నిర్ణయం తీసుకున్నారు. ఇది ఒక ప్రార్థనాగీతం స్థాయి నుంచి ఒక సమర నినాదంగా మారినది మాత్రం ఆగస్ట్ 7, 1905న, బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా విద్యార్థులు కలకత్తా టౌన్హాలుకు ఊరేగింపుగా వెళ్లినప్పుడు వందేమాతరం అంటూ నినదించారు. ఆపై వందేమాతరం అనడమే రాజద్రోహమైపోయింది. 1907లో మేడమ్ కామా జర్మనీ (స్థగార్ట్)లో ఒక అంతర్జాతీయ సమావేశంలో మూడు రంగుల జెండా రూపొందించి ఎగుర వేశారు. దాని మీద కనిపించే అక్షరాలు వందేమాతరం. 1909లో మదన్లాల్ థింగ్రా లండన్లో ఉరికంబం ఎక్కి ఉరితాడును తగించిన క్షణంలో ఆయన కంఠం నుంచి వచ్చిన తుది మాట వందేమాతరం. వందేమాతరం ఆ తరానికి సమరనాదం. ఈ తరం తలెత్తుకు తిరిగేటట్టు చేసే ఉద్యమ జ్ఞాపకం.

ఇప్పుడు కూడా వందేమాతర గేయాన్ని వ్యతిరేకిస్తున్న వాళ్లు గుర్తించవలసినది ఒక్కటే భారత విభజన, పాకిస్తాన్ ఏర్పాటు కోరుకున్న వాళ్లు నాడు ఏంచేశారో ఇప్పుడు తామూ అదే చేస్తున్నామన్న స్పృహ అవసరం. అదే వేర్పాటువాదాన్ని కొనసాగించడం మహా తప్పిదమన్న ఇంగిత జ్ఞానం ఉండాలి. మాతృమూర్తిని గౌరవించమని చెప్పని మతం మాతృభూమిని గౌరవించమంటుందని అనుకోనక్కరలేదు. కాబట్టి అలాంటి మతాన్ని అనుసరించేవారి అభ్యంతరాలను ఇకపై పట్టించుకోనవసరం కూడా లేదు. మనం తల్లికి సమున్నత గౌరవం ఇస్తాం. వందేమాతరం గీతం భావన అదే. మన మాతృభూమి గొప్పది అని చెప్పే గేయం మనకు నిశ్చయంగా మేలు చేసేదే. అందుకే ఇలాంటి సముచిత నిర్ణయం తీసుకున్న కేంద్రానికి ధన్యవాదాలు చెబుతూ, కొత్త నిబంధనను తు.చ తప్పకుండా ఆచరిద్దాం.

**అసతోమా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్**

వందేమాతరం గీత చరణాలంటే భారతీయుల పోరాటాగ్నిని రగిలించిన చెకుముకి రాళ్లు. ఆ ఆరు చరణాలు గుండె గుండెలో జాతీయతను ఆవాహన చేసిన మహామంత్రాలు. అది కేవలం గేయం కాదు, వేయేళ్ల బానిసత్వం ఇంకానా, ఇక చాలు అని ఒక కలం వేసిన పెనుకేక. స్వాతంత్ర్య కాంక్షకు స్వాగత వచనం. అలాంటి వందేమాతరం గీతంలోని అన్ని చరణాలను ఇకపై జాతి మొత్తం కలసి పాడుకోవలసి ఉంటుంది. భారత జాతీయ కాంగ్రెస్ 1937 లో ఆ గేయం నుంచి కత్తిరించిన నాలుగు చరణాలను కలిపి మొత్తం ఆరు చరణాలను ఇక నుంచి ఆలపించాలి. 190 సెకన్లు లేదా మూడు నిమిషాల పది సెకన్ల ఆ గీతం వింటున్నప్పుడు సవినయంగా నిలబడాలని కొత్త నిబంధనలు చెబుతున్నాయి. ఇలాంటి ఒక ఆదేశం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి వెలువడడం ఎక్కువ మందికి సంతోషం కలిగించేదే. కొందరికి కంటగింపు కూడా. ఆ గొప్ప గేయం పుట్టి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని ఇటీవలనే భారతజాతి సగర్వంగా నిర్వహించుకున్నది. ఆ సందర్భంగానే ఇంతకాలం పాడుతున్న రెండు చరణాలు కాకుండా, ఆ మహా గేయాన్ని గౌరవించుకుంటు మహాకవి బంకించంద్ర రాసిన అన్ని చరణాలూ కలిపి పూర్తిగా

(తరువాయి భాగం 24వ పుటలో...)

# శంకరావతారం - జాతీయ సమైక్యత



✍ - డా॥ కోట లక్ష్మీ అన్నపూర్ణ

ఒకసారి దేవతలంతా కలిసి పరమేశ్వరుని దగ్గరకు వెళ్ళి భూమిమీద కర్మానుష్ఠానానికి లోపం ఏర్పడిందనో, దానిని పునరుద్ధరించాలనీ ప్రార్థించారు. మిగతా విషయాలలో రాక్షస బాధను తొలగించుకోవాలని చేస్తే ఇక్కడమాత్రం కర్మానుష్ఠానాన్ని పునరుద్ధరించమని వేడుకోవడం విశేషం.



పరస్పర కలహాలతో అధర్మం ప్రబలిపోతున్న కాలంలో జ్ఞానప్రచారం ఆవశ్యకమైంది. సరిగ్గా అదే సమయంలో కేరళలోని కాలడిలో పరమ భక్తులైన ఆర్యాంబా శివ గురువు లకు సాక్షాత్తు శంకరులే ఆదిశంకరులుగా అవతరించారు. ఆనాడు వైశాఖ శుద్ధ పంచమి. ఎనిమిదేండ్ల వయస్సుకే పాండిత్యాన్ని, పరిజ్ఞానాన్ని పొంది విద్యలో ఆరితేరారు. జ్ఞానసముపార్జనతో జ్ఞానప్రచారానికి రంగం సిద్ధమైంది. గోవింద భగవత్పాదులకు శిష్యులై సన్యసించారు. అధర్మాన్ని ఎదిరించాలంటే సమైక్యతను సాగించి జ్ఞానిగా నిలదొక్కుకోవాలి. ఈ కారణంగా ప్రజలలో వీరిపట్ల భక్తివిశ్వాసాలు పెంపొందినాయి. జనులందరికీ వారి స్థాయికి తగిన రీతిలో పారాయణం చేయడానికి, అధ్యయనం చేయడానికి, చదువుకోవడానికి ఎన్నో రచనలను అందించారు. ఇప్పుడు భక్తులందరూ చేసే స్తోత్రాలలో చాలాభాగం శంకరాచార్యుల రచనలే. వివేక చూడామణి, గోవిందాష్టకం, భజ గోవిందశ్లోకాలు, సర్వవేదాంత సిద్ధాంత సార సంగ్రహము, ఉపదేశ సాహస్రి, అందులో కొన్ని, గురువు గారి ఆనతిపై బ్రహ్మసూత్రాలకు భాష్యాన్ని వ్రాశారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించే ఇటువంటి జ్ఞానంతోనే అన్నిరకాలుగానూ సమైక్యాన్ని సాధించగలిగారు.

ఏ సాధన అయినా ముందు తన నుండే ప్రారంభం కావాలి. ఇది శంకరులు నిరూపించారు. శంకరులకు మాతృ భక్తి మెండు. తల్లికోరికను తీర్చడంకోసం నదిని వారివద్దకు రప్పించగలిగారు. తల్లి అనుమతితో సన్యసించారు. తల్లి అవసానదశలో ఆమె దగ్గరకు చేరుకున్నారు. అంతిమసంస్కారాలు నిర్వహించారు. ఇలా వీరు పుత్ర-ధర్మాన్ని నిర్వర్తించారు. ఒకనాడు బ్రాహ్మణుని ఇంటికి భిక్షకు వెళ్ళారు. అప్పుడు యజమాని ఇంట్లోలేడు. ఆ నిరుపేద ఇల్లాలు భిక్ష వేద్దామని ఇల్లంతా వెలికింది. ఏమీ దొరకలేను. చివరకు చిన్ని ఉసిరికాయ దొరికింది. దానినే భిక్షగా ఇచ్చింది.

శంకరుల మనస్సు ఆర్ద్రమైంది. కనికరించారు. కనకధారాస్తవం చేశారు. వారి గృహాన్ని సంపదతో, ఐశ్వర్యంతో నింపారు. కరుణగల వారైన శంకరుల సమైక్యసాధనలో ఇది ఒక అంశం.

శంకరాచార్యుల దగ్గర గిరి అనే ఒక శిష్యుడు ఉండేవాడు. పూజకు కావలసిన వాటిని సమకూర్చడం, గురువుగారి వస్త్రాలు శుభ్రపరచడం అతని పని. అతడు చూడడానికి మందుడిలా కనిపించేవాడు. ఒకసారి గురువుగారు పాఠం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. శిష్యులందరూ ఉన్నారు. గిరి మాత్రం లేడు. గురువుగారు గిరిరాలేదేమిటి అని నిరీక్షించసాగారు. కొందరు అతడు వచ్చినా రాక పోయినా ఒకటే అని చులకనగా మాట్లాడడాన్ని గ్రహించారు శంకరులు. అంతలో గిరి జగద్గురువు అష్టకాన్ని

తోటకవృత్తంలో పాడుతూవచ్చాడు. అందరూ ఆశ్చర్యపోయారు. గురువుగారు ఈ విధంగా గుణపాఠం చెప్పారు, శిష్యులు అసూయ అణిగిపోయింది. వారందరిలో సమానత్వభావన కలిగింది.

శంకరుల కాలంలో సమాజం ఒక ప్రధాన సమస్యను ఎదుర్కొంటూ ఉన్నది. సుమారు డెభైరెండు మతాలు తమ ప్రాబల్యాన్ని విస్తరించుకునే ప్రయత్నంలో ఉన్నాయి; శంకరులు ఆమతాలన్నింటినీ నామరూపాలు లేకుండా చేశారు. వారిని ఓడించడం కాదు ఇక్కడ ప్రధానం, వారందరినీ తమమార్గంలోకి తీసుకుని వచ్చి విజయాన్ని సాధించారు. ఇలా అందరిని ఒకే త్రాటిపైకి తీసుకుని వచ్చిన మహాత్కార్యం వీరికే సాధ్యపడింది.

వ్యాసులవారు భాష్యరచన చేశారు. సిద్ధాంతాలకు పలు దేశాలలో ప్రచారం చేయాలని అజ్ఞాపించారు. ఆక్షేపణలకు సమాధానాలు చెబుతూ భాష్యవిషయాలు సిద్ధాంతీక రించాలన్నారు. దానికి శంకరులు అంగీకరించి దిగ్విజయం చేశారు, బదరీ కేదారాలను దర్శించి గౌడపాదులను కలుసుకున్నారు. దేశమంతటా సంచరిస్తూ పండితులను స్వయంగా ఆహ్వానించి కాని, లేదా వారిని తాను కలుసుకుని కానీ వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ వేదవిరుద్ధములైన అభిప్రాయాలను ఖండిస్తూ, లోపాలను తెలుపుతూ అద్వైత సిద్ధాంతాన్ని వివరించారు. పండితులంతా వారితో ఏకీభవించారు. లోకమంతా వారి అద్వైతసిద్ధాంతాన్ని అంగీకరించింది. ఈ రకంగా అద్వైతమత పునరుద్ధరణ జరిగింది. వారు షణ్మతాలను స్థాపించారు.

శంకరులు ఏ సదుపాయాలు, సౌకర్యాలు లేని ఆ పరిస్థితులలోనే భారతదేశమంతటా మూడుసార్లు పర్యటించారు. ఇదివారికి జన్మభూమిపట్ల, తీర్థక్షేత్రాల పట్ల గల భక్తికి నిలువెత్తు నిదర్శనం. జ్ఞానప్రచారం, సమైక్యసాధన ప్రధానలక్ష్యాలుగా వారు దిగ్విజయం చేశారు.

శ్రీశైలం, రామేశ్వరం, తిరుపతి, జంబుకేశ్వరం, జగన్నాథము, ద్వారక, శృంగగిరి మొదలైన క్షేత్రాలను దర్శించారు. కాంచీపురంలో, మూకాంబికా క్షేత్రంలో శ్రీచక్రాన్ని స్థాపించారు. తిరుపతిలో జనాకర్షణ యంత్రాన్ని నెలకొల్పారు, మద్రాసుకు దగ్గరగా ఉన్న తిరువెత్రియారులో ఒక దుష్ట గ్రహాన్ని అణచి సంవత్సరానికి ఒకసారి అక్కడ పూజచేసే ఏర్పాటు చేశారు. జంబుకేశ్వరంలో అఖిలాండేశ్వరి అమ్మవారు ఉగ్రకళలో భయప్రదంగా ఉన్నందున శ్రీ చక్రాన్ని, శివచక్రాన్ని ఆమెకు తాటంకాలుగా ఏర్పరచి ఉగ్రకళను సౌమ్యకళగా మార్చారు.

శృంగేరి, ద్వారక, బదరి, పూరీలలో నాలుగు చోట్ల నాలుగు మఠాలు స్థాపించారు. అనితరసాధ్యమైన, ఇటువంటి అద్భుతమైన ఎన్నో సంఘటనలు, బృహత్కార్యాలు మనలను అబ్బుర పరుస్తాయి. మహత్కార్యాలను సాధనతో పాటుగా ఈ విధంగా జాతీయ సమైక్య సాధనలో కూడా శంకరావతారం ఎనలేని ప్రాధాన్యాన్ని కలిగివుంది. ★

---

(12వ పుట తరువాయి భాగం ...)

నీ కెవడు ప్రసాదిస్తున్నాడు! ఆ ప్రారంభసంపదకు ఆధార మేమిటి? ఈసృష్టి నిర్మాణానికి హేతువేమిటి? దీనికి ప్రయోజన మేమిటి? దీని స్వరూప మేమిటి? గెస్తున్నా నీకు శ్రమ అనేది లేకుండా ఉన్నది. సరస్వతీనాథా! నీ జీవనపద్ధతి అందరికీ లభ్యపడేది కాదు.

**క. మండలములోన భాస్కరుఁ, దుండి జగంబులకు దీప్తి**
**నొసఁగెడి క్రియ, బ్ర**
**హ్మాండములోపల నచ్యుతుఁ, దుండుచు**
**బహిరంతరముల నొగి వెలిఁగించున్.**

తన మండలంలోనే తానుంటూ సూర్యుడు లోకాలకు కాంతినిస్తున్నాయి. అలాగే అచ్యుతుడు బ్రహ్మాండంలో వుంటూనే లోపలా, వెలుపలా ప్రకాశింప జేస్తున్నాడు.

## రెండవ స్కంధం

రెండవ స్కంధంలో 32 వచనంలో ప్రకృతికి ఆధారమైన (five elements) గగనం, వాయువు, తేజస్సు, జలం, పృథ్వి, పంచభూతాలను దేహంగా 14 భువనాల స్వరూపమైన విరాట్ రూపంగా వివరించారు. ఈ విశ్వసృష్టికి కారణమైన శక్తి అణు రూపంలో ఉందా అనే ప్రశ్నతో ప్రారంభించి ఈ జగత్తు యొక్క సృష్టిని ప్రారంభించే విజ్ఞానం ఏది?

(తరువాయి భాగం వచ్చే సంచికలో ...)

# వివిధ కార్యక్రమాల చిత్రమాలిక



**తడకపల్లి:-** శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, తడకపల్లి పాఠశాలలో సహాచార్యాగా సేవలందించి పదవి విరమణ పొందిన పద్మజ బెల్లాల గారికి గ్రాడ్యుటి 5 లక్షల రూపాయల చెక్కును పాఠశాల అధ్యక్షులు కొమురవెల్లి శేఖరం గారి చేతుల మీదుగా అందించడం జరిగినది. ◆

---




**భగత్‌సింగ్‌నగర్:-** NRI Vasavi association (USA) వారు శ్రీ సరస్వతీ శిశు మందిర్ భగత్‌సింగ్‌నగర్ పాఠశాలను సందర్శించి సైన్స్ ల్యాబ్ మరియు గణిత ల్యాబ్ ఆధునికరణ నిమిత్తం 11,00,111/- రూపాయలును విరాళంగా ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా శాసన సభ్యులు శ్రీ ధనపాల్ సూర్య నారాయణ గుప్తా (MLA - NZB)గారు, ఇందూర్ విభాగ్ కార్యదర్శి శ్రీ రెడ్డిగారి హరిస్మరణ్ రెడ్డి, ఇందూర్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ శ్రీ పక్కి శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీ గీరెడ్డి రాజారెడ్డి, ప్రభాంధకారిణి, సమితి అధ్యక్షులు, కార్యదర్శులు మరియు పాఠశాల కమిటీ సభ్యులందరు పాల్గొన్నారు. ◆

---



**గుజరిగల్లి-భైంసా :-** శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాల అదనపు గదుల కోసం నాన్నగారి జ్ఞాపకం కొరకు సట్లవార్ మహేష్ భైంసా (పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు) ( నిర్మల్ జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు) ఒక లక్ష రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు. ◆

---



పెద్దమందడి:- పెద్దమందడి గ్రామంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల శాశ్వత భవన నిర్మాణం కోసం గ్రామస్తుడు, పానగల్‌లో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న అశోక్ కుమార్ అరుదైన దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గుజ్జుల లక్ష్మీదేవమ్మ, పెంటయ్యల జ్ఞాపకార్థం సుమారు రూ.30 లక్షల విలువైన అర్థ ఎకరా స్థలాన్ని పాఠశాలకు దానంగా ఇచ్చారు. ఈ దానానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను గుజ్జుల మాధవి-అశోక్ కుమార్ దంపతులు శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావుకు అందజేశారు.

# శిశుమందిరాలలో వార్షికోత్సవ వేడుకలు




ఆసిఫాబాద్




ధూల్‌పేట



హిందూపురము



కల్వకుర్తి



కామారెడ్డి



పామిడి



పోసానిపేట



రాంపూర్ ఆవాస విద్యాలయం

# శిశుమందిరాలలో వార్షికోత్సవ వేడుకలు



సరూర్‌నగర్



ఉప్పల్



విజయనగరం




రామాయంపేట




నింబోలిఅడ్డ




శ్రీశారదాధామము:- శ్రీశారదాధామము పాఠశాల వార్షికోత్సవంలో మార్గదర్శనం చేస్తున్న హై కోర్టు జస్టిస్ శ్రీ అలిమిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాలకమండలి సభ్యులు, స్ఫూర్తి మాస పత్రిక సంపాదకీయులు డా॥అన్నదానం వేంకట సుబ్రహ్మణ్యం గారిని సన్మానిస్తున్న దృశ్యం.

# శిశుమందిర్ పాఠశాలలలో విజ్ఞాన మేలా చిత్రమాలిక




అమరాపురం



కె.డి.ఆర్.నగర్-వనపర్తి




కోరుట్ల





**కర్నూలు:-** శ్రీ సరస్వతీ శిశు మందిరము ఆవాస ఉన్నత కర్నూలు పాఠశాలలో సైన్స్ డే సందర్భముగా చెన్నై ఐటి ప్రొఫెసర్స్ ఐ.టి.యస్. నటరాజన్ గారు, ప్రేమ్ కుమార్ గారు, ప్రొఫెసర్, ఎఐ Dpt. పాఠశాలకు వచ్చి వివిధ activities, experiments గురించి వివరించారు. అలాగే పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ వారు పాల్గొన్నారు. ఇ.శివారెడ్డి ఇ.ఇ.ఇ, LUNGS కె. కురిడి సురేష్ గారు, యన్.వి.యస్. గుప్త గారు, పి.వి.చక్రధర్ గారు పాల్గొన్నారు. DIAPHRAYMS, ATTRACTIVE FORCE, SOUND VIBRATION VIBRATION IN IMAGES, DISTANCE AND DISPLACEMENT, UNIFORM CIRCULATION MOTION, NEWTON, GRAVITATION EXPERMENTS వివరించారు.


# శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు



కె. హర్షవర్ధన్ 7వ తరగతి–కందికల్‌గేట్



వేగంటి హరిచరణ్ –7వ తరగతి–రాంపూర్




సి.హెచ్.విశ్వాంజలి –5వ తరగతి–ఆదిలాబాద్(ఉ)



యస్.విక్రమాదిత్య – 5వ తరగతి–సిరిసిల్లా



వి.పవిత్ర – 7వ తరగతి – నారాయణఖేడ్



హెచ్.ఆర్.సాయి పూజిత – 5వ తరగతి

కళ్యాణదుర్గం

జి.కె.

# లోక జ్ఞానము - ౨౦౯



అయాచితుల లక్ష్మణరావు

## మార్చి 2026, "స్ఫూర్తి" ఆధారంగా

1. విద్యా భారతి విద్యాలయాలు ఏ సంస్థ ప్రేరణతో ప్రారంభ మైనాయి?
2. రుక్మిణీ దేవి తండ్రి పేరేమి?
3. వికసిత భారత్ ఏ సం॥ము నాటికి సాకారం కావాలని ప్రయత్నిస్తుంది?

### ధర్మం - సంస్కృతి

4. ప్రహ్లాదుని తల్లి పేరేమి?
5. లవకుశులు ఎవరి ఆశ్రమంలో పెరిగి, పెద్దవారయ్యారు?
6. అమరేంద్రుడు అని ఎవరికి పేరు ?

### గణిత - వైజ్ఞానిక అంశములు

7. అణుబాంబు ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
8. శ్వేత విప్లవం దేనికి సంబంధించినది ?
9. హిమోగ్లోబిన్ లో ఉన్న లోహం ఏది?

### సామాజిక శాస్త్రాలు

10. గోదావరినది ఎక్కడ పుట్టింది?
11. మూడు సముద్రాలు కలిసే భారత భారత దేశం లోని రాష్ట్రం ఏది?
12. మన మొదటి రాష్ట్రపతి ఎవరు?

### సమకాలీన అంశాలు

13. ఇటీవల అమెరికా, ఇజ్రాయిల్ లు ఏ దేశం పై దాడి చేశాయి ?
14. టీ-20 వరల్డ్ కప్ గెలిచిన దేశ మేది ?
15. తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ పేరేమి ?

## లోక జ్ఞానము -208 సమాధానములు

1. హెచ్.జి.వెల్స్
2. పరమ శివుడు
3. పగిడిద్ద రాజు
4. కేరళ లోని కాలడి
5. నమశివాయ
6. ఐరావతం
7. 10
8. 360
9. శుక్రుడు
10. గోవా
11. థార్ ఎడారి
12. గోదావరి నదికి
13. నిర్మలా సీతారామన్
14. బంగ్లా నేషనలిస్ట్ పార్టీ
15. 4 వ

## 140 జతపరచుము సమాధానాలు

| | | |
|---|---|---|
| 1 | ట. | రవీంద్రనాథ్ ఠాగూర్ |
| 2 | ప. | బాలగంగాధర తిలక్ |
| 3 | త. | రాజగోపాల చారి |
| 4 | చ. | మాధవ సదాశివ గోల్వాల్కర్ |
| 5 | క. | సుభాస్ చంద్ర బోస్ |

## 141- జతపరచుము

| | | |
|---|---|---|
| 1. గురుదేవ్ | ( ) | క. సుభాస్ చంద్ర బోస్ |
| 2. లోకమాన్య | ( ) | చ. మాధవ సదాశివ గోల్వాల్కర్ |
| 3. రాజాజీ | ( ) | ట. రవీంద్రనాథ్ ఠాగూర్ |
| 4. గురూజీ | ( ) | త. రాజగోపాల చారి |
| 5. నేతాజీ | ( ) | ప. బాలగంగాధర తిలక్ |

విద్యార్థులు గానీ,
ఆచార్యులు గానీ మీ సమాధానాలను వ్రాసి స్ఫూర్తి విభాగానికి తపాల / కొరియర్ ద్వారా పంపగలరు.
(లేదా)
sphoortissvp@gmail.com కి మెయిల్ ద్వారా పంపగలరు.

పోషకుల పేజీ

# ఈ పేజీ మాతృమూర్తులకు



- లింగం సుధాకర్ రెడ్డి

శ్రీ సరస్వతీ విద్యాపీఠము నిర్వహిస్తున్న శ్రీ సరస్వతీ శిశుమందిరాలలో నూతనంగా ఆచార్యులు (ఉపాధ్యాయులు)గా చేరిన వారికి వేసవిలో 20 రోజుల పాటు ప్రశిక్షణావర్గ (శిక్షణా తరగతులు) ఉంటుంది. ఇందులో శిశు తరగతుల (శిశు వాటిక)లో బోధించు వారికి విడిగా ఉంటుంది. ఆట పాటల ద్వారా పిల్లలలోని కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు ఎలా వికసింపజేయాలో నేర్పుతారు – నవదంపతులు, గర్భిణీస్త్రీలు, పసిపిల్లల తల్లులు, నానమ్మ – తాతయ్యలకు ఇవ్వాల్సిన ప్రశిక్షణను కూడా ఇందులో ఆచార్యులకు ఇవ్వాల్సిన ప్రశిక్షణను కూడా ఇందులో ఆచార్యులకు నేర్పుతారు – కొన్ని సం॥ల క్రితం ప్రశిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో నేను ఉన్నాను. 20 రోజుల పాటు వారు పొందిన శిక్షణ–దాని అనుభూతుల గురించి ఇందులో ఆచార్యులు 2–3 ని॥ల చొప్పున చెప్తుతుంటారు. అందులో ఒక ఆచార్యా మైకు ముందు నిలబడి కాసేపు కంటతడి పెట్టుకుని, తన ఇల్లు, భర్త, ఇద్దరు పిల్లలు గురించి చెప్తుతూ నేను నా పిల్లల యెడ ఒక తల్లివలె కాదు, రాక్షసిలా వ్యవహరించాను. ఈ శిక్షణ నాకు వివాహమైన కొత్తలోనే అయ్యి నట్లుంటే, ఈ విద్యాలయంలో ఆచార్యాగా పని చేసినా చేయకున్నా, నా పిల్లలకు తల్లిలా వ్యవహరించే దానిని అంటూ వాపోయింది.

ఈ మధ్య ఈనాడు పత్రిక 'అంతర్యామి'లో బి.సైదులు వ్రాసిన 'వీరమాతలు' వ్యాసము చదివాక నేటి తల్లులకు ఇది అవసరమనిపించి, దానిని యథాతథంగా మీకు అందిస్తున్నాను.

చరిత్రలో ఎందరో మాతృమూర్తులు తమ బిడ్డలను ధీరపురుషులుగా తీర్చిదిద్ది వీరమాతలై వెలిగారు. మహారాణులుగా వారు అంతఃపురాలకే పరిమితమైనా, సంతానాన్ని శీలవంతులుగా సంస్కరించడంలో విశేషంగా కృషి చేశారు. వెనుక నిలిచినా పరోక్ష ప్రేరకులుగా తరిగిపోని స్ఫూర్తితో ప్రకాశించారు. మార్కండేయ పురాణంలో ప్రస్తావించిన రాణి మదాలస, మహాభారతంలో పరిచయమయ్యే విదుల తదితరులే అందుకు నిదర్శనం . పుత్రుల్ని సమర రంగానికి సంసిద్ధపరచడం దగ్గర నుంచి వారికి పారమార్థిక జ్ఞానాన్ని ప్రసాదించడం వరకు మాతృ మూర్తులు ఘనమైన పాత్రను పోషించారు.

రాణి మదాలస యోగశాస్త్రాన్ని అభ్యసించి యోగినిగా మారింది. ఆత్మజ్ఞానాన్ని ఆర్జించి తన నలుగురు కుమారులను తేజోవంతులుగా మలిచింది. జోలపాటలు పాడే నాటి నుంచే జ్ఞానబోధ చేస్తూ 'శుద్ధోసి బుద్ధోసి నిరంజనోసి... 'నువ్వు పరిశుద్ధ ఆత్మస్వరూపుడవు. బద్ధుడవు కావు బుద్ధుడవు. నిత్య నిరంజనుడవు' అంటూ మేల్కొలిపేది. అలా కుమారులను జాగృతపరచి, మహారాణిగానే కాదు ఆత్మజ్ఞానిగా కూడా జీవితాన్ని ధన్యం చేసుకుంది. సంతానానికి స్ఫూర్తి కలిగించడంలో ఆధునికతరం మాతృమూర్తులకూ ఆదర్శ ప్రాయం – విదుల. కొడుకు సంజయుడు సింధు దేశపు రాజు చేతిలో పరాజితుడై ఇంటికి చేరి, నిరాశతో దుఃఖించసాగాడు. అప్పుడు తల్లి విదుల 'నాయనా! ఎందుకు నైరాశ్యం? యుద్ధంలో గెలుపోటములు సహజం. పొగలు గక్కే కట్టెలాగా చిరకాలం బతికేకన్నా, క్షణ కాలం జ్వలించినా ప్రకాశాన్నిచ్చే నిప్పు కణికలా

జీవించడం ఉత్తమం' అని చైతన్యపరిచింది. 'విజయమో, వీరమరణమో' అంటూ కొడుక్కి వీరతిలకం దిద్ది సమరాంగణానికి సాగనంపింది. సంజయుడు ఆజేయుడై తిరిగి వస్తే సగర్వంగా స్వాగతం పలికింది.



ఆ మాతృమూర్తుల విజయగాథలను తలపించే మహిళామణులు నవభారతంలోనూ ఉన్నారు. తన ఆశల్నీ ఆకాంక్షల్ని బాల శివాజీకి ఉగ్గుపాలలో రంగరించిపోసింది జిజియాబాయి. తల్లీతండ్రీ అన్నీ తానై శివాజీని పెంచింది. రాముడిలోని సహనం, అర్జునుడిలోని సాహసం కలగలిసిన గుణసంపన్నుడిగా తీర్చిదిద్దింది. తండ్రి కన్నా తల్లి దగ్గరే కొడుకు పరిపూర్ణుడుగా రూపుదిద్దుకుంటాడని నిరూపించింది. 'భోగలాలస లేని వాడు, దేశం కోసం ప్రాణాల్ని తృణప్రాయంగా అర్పించే యోధుడు. అశేష జనవాహినిని ముందుకు నడిపించగల ధీరుడు మన దేశానికి అవసరం. అలాంటి కొడుకును నేను ఈ భారతావనికి అందిస్తాను' అని ఆమె ప్రతిన బూనింది. ఛత్రపతి శివాజీని భరత జాతికి బహూకరించి ధన్యచరితగా మిగిలింది.

స్వామి వివేకానంద తల్లి భువనేశ్వరీదేవి కూడా కుమారుడి మహోన్నతమైన వ్యక్తిత్వంపై ప్రగాఢ ముద్రవేశారు. స్వామీజీ రామాయణ భారతాది ఇతిహాసాలు, పురాణాల్ని మాతృమూర్తి నుంచే ఆలకించారు. వివేకానందకు విలువల పాఠాలు నేర్పిన తొలిగురువు తల్లే. అందుకే 'మా అమ్మ ప్రార్థనల ఫలమే నేను. నాకోసం ఆమె ఎన్ని పూజలు చేసిందో! ఎన్ని నోములు నోచిందో! నన్నీ లోకంలోకి తీసుకురావడానికి ఒక యోగినిలా మారింది. నా జీవితం, ప్రఖ్యాతి మా అమ్మ పెట్టిన భిక్ష' అని ఓ ప్రసంగంలో ఉద్వేగభరితుడయ్యారు. ★

---

(14వ పుట తరువాయి భాగం ...)

ఆలపించాలన్న నిబంధనను ఫిబ్రవరి 6, 2026న కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. జనగణమన ఆలాపనకు ముందే వందేమాతరం గేయాన్ని ఆలపించాలి. సాధారణంగా జనగణమనను కార్యక్రమాల చివరన ఆలపించుకుంటాం. జాతికి ఆ రెండూ రెండు కళ్ల వంటివే. రెండూ స్ఫూర్తిదాయకాలే. ఇద్దరు మహాకవులు ఆధునిక భారతజాతికి అందించిన అక్షర ఆయుధాలే. స్వతంత్ర భారతికి అపురూప కానుకలే.

ప్రభుత్వం నిర్వహించే పదవీ ప్రమాణ స్వీకారోత్సవాలలో ఈ గీతం ఇకపై పూర్తిగా ఆలపించాలి. రాష్ట్రపతి కార్యక్రమానికి హాజరైతే వారు వచ్చినప్పుడు, కార్యక్రమం ముగించుకుని వెళ్లినప్పుడు కూడా వందేమాతరం ఆలపించాలి. ఆకాశవాణి, దూరదర్శన్లలో రాష్ట్రపతి ప్రసంగానికి ముందు, వెనుక ఆ గీతం వినిపించాలి. గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల కార్యక్రమాలకు కూడా ఇదే వర్తిస్తుంది. ఏదైనా ఊరేగింపులో జాతీయపతాకం ఉంటే, వెనుక వందేమాతరం వినిపించాలి. ★

---



**సదాశివపేట:–** విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలలో షార్ట్ పుట్ ఆటలో అక్షయ (సదాశివపేట) శిశు వర్గ నుండి మొదటి బహుమతిని అందుకుంది. మరియు 200 మీటర్ల పరుగు పందెంలో యన్. శ్రీకర్ (శిశు వర్గ) సదాశివపేట మొదటి బహుమతిని అందుకున్నాడు. ★

# పునాది అక్షరాస్యత



– **కొత్తపల్లి ఉమ,**
ప్రాంత శిశువాటిక ప్రముఖ్, తెలంగాణ

(గత సంచిక తరువాయి భాగం ...)

**ప్రశ్న: భాషా అభ్యాసాన్ని సమర్థవంతంగా ఎలా ప్రోత్సహించాలి?**

**1. ముందుగా మౌఖిక భాషపై దృష్టి పెట్టండి.**

→ చదవడం, రాయడం కంటే ముందుగా మాట్లాడటం మరియు వినడం రావాలి.

→ పిల్లలతో సంభాషణలను ప్రోత్సహించండి.

→ ఓపెన్ ఎండెడ్ ప్రశ్నలు అడగండి.

→ పిల్లలు తమ ఆలోచనలను వ్యక్తపరచేందుకు తగిన సమయం ఇవ్వండి.

**2. ఆటల ఆధారిత మరియు కార్యకలాపాల ఆధారిత అభ్యాసాన్ని ఉపయోగించండి.**

→ డ్రిల్లులు. పునరావృతాలు కంటే ఆటల ద్వారా పిల్లలు ఉత్తమంగా నేర్చుకుంటారు.

→ **ఉదాహరణలు:**

→ పాత్రాభినయం (దుకాణం, ఇల్లు, పాఠశాల)

→ కథలను నటనగా చూపించడం. పప్పెట్లు ఉపయోగించడం.

→ సూచనలు పాటించడం, వంతులు తీసుకోవడం వంటి ఆటలు.

**3. కథలను చదవండి, చెప్పండి, మళ్లీ చెప్పించండి.**

→ రోజూ బిగ్గరగా చదవడం పదసంపదను మరియు అర్థగ్రహణాన్ని పెంపొందిస్తుంది.

→ కథలను మళ్లీ చెప్పడం జ్ఞాపకశక్తిని మరియు వాక్య నిర్మాణాన్ని బలపరుస్తుంది.

→ చిత్రాలపై చర్చించడం వివరణాత్మక భాషను అభివృద్ధి చేస్తుంది.

4. శబ్ద అవగాహనను సహజంగా అభివృద్ధి చేయండి

→ ఇది పిల్లలను చదవడానికి సిద్ధం చేస్తుంది.

→ లయలు, తాళాలు, అక్షరప్రాసలు ఉపయోగించండి.

→ అక్షరాలుగా చప్పట్లు కొట్టడం.

→ పదాల మొదటి శబ్దాలను గుర్తించడం (ఔపచారిక బోధన లేకుండా.

**5. పిల్లల ఇంటి భాషనే పునాదిగా ఉపయోగించండి.**

→ పిల్లలు బాగా తెలిసిన భాషలోనే ఆలోచన ఉత్తమంగా అభివృద్ధి చెందుతుంది.

→ బలమైన మొదటి భాష ఇతర భాషలు నేర్చుకోవడానికి మద్దతు ఇస్తుంది.

→ భాషా మరియు సాంస్కృతిక గుర్తింపును గౌరవించండి.

**6. అర్థవంతమైన భాషా అనుభవాలను సృష్టించండి.**

→ భాషకు ఒక ఉద్దేశ్యం ఉండాలి కేవలం ముక్కు తిప్పడం కోసం కాదు.

→ భోజన సమయాల్లో, నడకల సమయంలో, రోజువారీ అలవాట్లలో మాట్లాడండి.

→ భావాలు, చర్యలను వివరించండి.

→ పిల్లలు తమ ఆలోచనలను వివరించేందుకు ప్రోత్సహించండి.

**7. విద్యా ఒత్తిడిని నివారించండి.**

→ తొందరగా వ్యాకరణ డ్రిల్లులు లేదా వర్కు అవసరం లేదు.

→ బలవంతంగా చదవడం లేదా రాయించడం చేయకండి.

→ ఆనందం, ఆత్మవిశ్వాసం, సంభాషణపై దృష్టి పెట్టండి.

**8. బహుభాషా పరిచయానికి జాగ్రత్తగా మద్దతు ఇవ్వండి.**

→ భాషల పరిచయం క్రమబద్ధంగా మరియు అర్థవంతంగా ఉండేలా చూడండి.

→ ఒక్క వాక్యంలో పదే పదే భాషలను మార్చడం నివారించండి.

→ ఖచ్చితత్వం కంటే అర్థం చేసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి.

**9. పెద్దల పాత్ర (తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు).**

→ సంపన్నమైన, గౌరవప్రదమైన భాషను మాదిరిగా చూపించండి.

→ ఓర్పుతో వినే శ్రోతలుగా ఉండండి.

→ ప్రోత్సహించండి---- అడ్డుకోవద్దు లేదా అతిగా సరిదిద్దకండి.

**ప్రశ్న: భాషా అభ్యాసంలో కథ చెప్పడం ఎలా ఉపయోగపడుతుంది?**

→ కథ చెప్పడం పునాది దశలో భాషా అభ్యాసానికి అత్యంత శక్తివంతమైన సాధనాలలో ఒకటి.

1. వినికిడి మరియు అర్థగ్రహణ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది.

→ పిల్లలు దృష్టి సారించడం, సంఘటనల క్రమాన్ని అనుసరించడం, అర్థాన్ని గ్రహించడం నేర్చుకుంటారు.

→ సంఘటనలు, పాత్రలు, భావోద్వేగాల మధ్య సంబంధాన్ని గుర్తిస్తారు.

→ మాట్లాడే ముందు, చదవడానికి ముందే అర్థం చేసుకునే సామర్థ్యం బలపడుతుంది.

**2. పదసంపదను సహజంగా విస్తరిస్తుంది.**

→ కొత్త పదాలు అర్థవంతమైన సందర్భాల్లో నేర్చుకుంటారు.

→ కథల పునరావృతం పదాలను గుర్తుంచుకుని ఉపయోగించడానికి సహాయపడుతుంది.

→ వివరణాత్మక మరియు భావోద్వేగ పదాలను పిల్లలు నేర్చుకుంటారు.

**3. వాక్య నిర్మాణం మరియు వ్యాకరణాన్ని మెరుగుపరుస్తుంది.**

→ పిల్లలు సరైన భాషా నమూనాలను పదే పదే వింటారు.

→ ఔపచారిక బోధన లేకుండానే వ్యాకరణం సహజంగా గ్రహించబడుతుంది.

→ కాలక్రమేణా వాక్య నిర్మాణ నైపుణ్యం మెరుగుపడుతుంది.

**4. మాట్లాడే నైపుణ్యం మరియు భావ వ్యక్తీకరణను అభివృద్ధి చేస్తుంది.**

→ కథలను మళ్లీ చెప్పడం పిల్లలను పూర్తి వాక్యాల్లో మాట్లాడేందుకు ప్రోత్సహిస్తుంది.

→ పాత్రాభినయం ఆత్మవిశ్వాసం మరియు ప్రవాహాన్ని పెంచుతుంది.

→ పిల్లలు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడం నేర్చుకుంటారు.

**5. ఊహాశక్తి మరియు సృజనాత్మకతకు మద్దతు ఇస్తుంది.**

→ కథలు పిల్లలను తమ తక్షణ అనుభవాలకు మించి ఆలోచించేందుకు ప్రోత్సహిస్తాయి.

→ పిల్లలు తమ స్వంత కథలను సృష్టించుకుంటారు.

→ ఊహాశక్తి భాషను మరింత సమర్థంగా ఉపయోగించేందుకు సహాయపడుతుంది.

**6. జ్ఞాపకశక్తి మరియు క్రమబద్ధతను బలపరుస్తుంది.**

→ కథలకు ప్రారంభం, మధ్య, ముగింపు ఉంటాయి.

→ పిల్లలు క్రమాన్ని, కారణ ఫలిత సంబంధాన్ని నేర్చుకుంటారు.


→ ఇది తార్కిక ఆలోచనకు మరియు భవిష్యత్తులో రచనా నైపుణ్యాలకు మద్దతు ఇస్తుంది.

**7. భావోద్వేగ మరియు సామాజిక అవగాహనను పెంపొందిస్తుంది.**

→ కథలు భావాలు, సంబంధాలు, విలువలను అర్థం చేసుకోవడంలో పిల్లలకు సహాయపడతాయి.

(తరువాయి భాగం 30వ పుటలో...)

# నేస్తం



– సి. రాజారెడ్డి,
దక్షిణమధ్య క్షేత్ర సహసంయోజక్, పూర్వ విద్యార్థి పరిషత్

నేను–నా అంతరంగం తరచూ ముచ్చట్లాడుకుంటూ ఉంటాం.. నా ఏకాంతం నాకో విషయం జ్ఞాపకం చేసింది. ఆనందమో.. దు:ఖమో.. నా కళ్ళు చెమ్మగిల్లాయి. అటుఇటుగా... ముప్పై యేళ్ళ క్రితం విషయం అది. 1996 వ సంవత్సరం నేను ప్రొఫెషనల్ డిగ్రీ, బ్యాచులర్ ఆఫ్ ఫార్మసీ చదువుకొనుటకై కర్ణాటక రాష్ట్రానికి వెళ్ళిన రోజులవి. ఆ పట్టణం పేరు కలబురిగి. కలబురిగిని గుల్బర్గా అనికూడా పిలిచేవారు. 'కల్' అనగా రాళ్ళు అని, 'బుర్' అనగా ముళ్ళు అని అర్థం. ఆ పేరుకు తగ్గట్టుగానే ఆ ప్రాంతంలో రాళ్ళు ఎక్కువ. మట్టిలో రాళ్ళుకాదు రాళ్ళలో మట్టిని ఏరుకొనేలా ఉంటుంది ఆ ప్రాంతం.

ఎక్కడో ఊరిబయట జవర్గి రోడ్డులో మా కాలేజి.. దూర దూరంగా విసిరేసినట్టుండే ఇళ్ళు, వేసవిలో విపరీతమైన ఎండలు, తట్టుకోలేని ఉష్ణోగ్రత, నీటి ఎద్దడి ప్రాంతం అది, ఒక్క చెట్టుకూడా లేకుండా ఎడారిని తలపించేలా ఉండేది ఆ ప్రాంతం. ఆ ఊరి బయట నేనూ నాతో మరో ముగ్గురు మిత్రులు అద్దెకు ఉన్న ఓ నాలుగు గదుల ఇల్లు. ఆ ఇంటి పేరు 'భారతీశ కృప' కాలం గడుస్తూ ఉంది ఓ సంవత్సరం తిరిగే లోపు. రోజూ ఎక్కే మెట్ల కింద నుండి ఓ చింత మొలక పెరుగుతూ రావడం చూసాను నేను.. వంట పాత్రలు కడిగిన, నీటి తడిలో.. నేను సైతం మీతో ఉంటానన్నట్టు పుట్టుకొచ్చింది.

నెల నెలకి అద్దె కోసం వచ్చే ఇంటి పెద్దాయన ఆ చెట్టు పీకేయాలని చెప్పిపోతుండే వాడు. ఓ సెలవు రోజున పీకే ప్రయత్నంచేస్తే, నేనిక్కడే ఉంటానని మారాం చేసిందా చింత మొలక, పీకడం కష్టమే అయింది.. ఆ సమయంలో ఎందుకో వచ్చిన ఆలోచన, ఇంతటి వేడి ప్రదేశంలో, నీటి ఎద్దడి ప్రాంతంలో మనకి తోడుగా మన కోసమే అన్నట్టు పుట్టింది.. పెరికి పారేయాలంటే మనసొప్పలేదు. వంట గరిటనే పనిముట్టుగా వాడి జాగ్రత్తగా తీసి.. ఓ వందగజాల దూరంలో గుంట తవ్వి ఆ మొక్కను తిరిగి నాటాను. నాటిన రెండురోజులకి వాడిపోయి చనిపోయినట్టే చేసింది.. నేను మాత్రం రోజూ దానికి నీరు పోయడం ఆపలేదు. బ్రతకాలనే ఆశనో, నా మీద ప్రేమనో ఆ చింతకి తెలియలేదు కానీ.. ప్రతికూల పరిస్థితులను అలవాటు చేసుకుంటూ పోరాడి చిగురించడం మొదలెట్టింది..చింత పెరుగుతోంది నాలో ఆనందాన్ని పెంచుతూ నాకో కొత్త నేస్తమే అయింది అది. ఈ విషయం ఓనాడు ఇంటికి ఫోన్ చేసి మాట్లాడుతూ మా నాన్నకి కూడా చెప్పాను.. చెట్టు, నువ్వు, నీ స్నేహితులు జాగ్రత్త బాగా చదువుకోమని చెప్పారు. అది చాలా సాధారణమైన విషయమే. కాని నాలో ఆ చెట్టు పై మరింత బాధ్యత పెరిగేలా చేసిన విషయం ఏమిటంటే ఫోన్ చేసిన ప్రతీసారి అన్ని విషయాలతో పాటు నీ చెట్టు ఎలా ఉందని అడగడం మాత్రం మరిచేవారు కాదాయన. ఆయనా ప్రకృతి ప్రేమికుడే, చెట్లని ఎంతో ఇష్టంగా పెంచేవారు అలా నేనూ, నా నేస్తం ఐదేళ్ళు గడిపేసాం.. ఇద్దరం, ఎన్నో ఎండలు వానలు చూసాం..నాలా అదీ అన్ని పరీక్షలు నెగ్గుతూ ఎదుగుతూ వచ్చింది. నేను ఊరు విడిచి వచ్చేసే సమయం ఆసన్నమైంది. నిజంగానే నాకు ఎంతో చింత, నా చింత చెట్టుని వదిలి వచ్చేస్తున్నానని.

ఇల్లు ఖాళీ చేసి వెళ్ళే నా నేస్తం ముందు దిగాలుగా నిలబడితే, పర్లేదు నన్ను నేను చూసుకోగలను అని నాకు భరోసాని ఇస్తూ కదులుతున్న కొమ్మలతో తల ఊపుతూ చెప్పినట్టు అనిపించింది. వచ్చేసాను, చదువు పూర్తి చేసుకుని ఆ ఊరు ఒదిలి వచ్చేసాను. ఆ తరువాత ఎన్నో చెట్లు పెట్టాను పెంచి పోషించాను కానీ ఆ చెట్టు మాత్రం నా జ్ఞాపకాల నుండి తొలగిపోలేదు.

ఇన్నేళ్లలో నాకు కలబురిగికి పోయే అవకాశం, సమయం సందర్భమూ రాలేదు. 2020 వ సంవత్సరం, మా మిత్రులంతా ఓ మారు పోయి కాలేజీని చూసి, మా లెక్చరర్లని కలిసి వద్దామని అనుకుని అందరం కలిసి బయలుదేరాము. ప్రయాణం మొదలైనప్పటి నుంచి నాలో ఆలోచన మొదలైంది.. ఓ తీపి జ్ఞాపకం.. చింతని చూడాలనే ఆరాటం.. అసలు అక్కడ అది ఉంటుందా..! అనే అనుమానం లేకపోతే బాధౌతుందేమో అనే సంశయం, ఎట్టకేలకు రెండువందల కిలోమీటర్ల ప్రయాణం తరువాత కలబురిగి చేరుకున్నాము. దారిలో గుల్బర్గా యూనివర్సిటీ, మా కాలేజీ, మేము తిరిగిన ప్రాంతాలు, హోటల్లు చూస్తూ ఊరి చివరికి చేరుకున్నాం.. అన్నీ సిమెంట్ రోడ్లు వరుసగా ఇళ్ల కట్టడాలతో నిండిపోయిందా ప్రాంతం. ఊరి చివర ఉన్న మా 'భారతీశ కృప' ని అంటే మేము ఉన్న ఇంటిని వెతుక్కోవడానికి నాకు కనీసం అరగంట సమయం పట్టింది. ఆ ఇల్లు కనపడగానే దానికి కాస్త దూరంలో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తూ నా నేస్తం విస్తృతంగా ఎదిగి శాఖోపశాఖలుగా విస్తరించింది. దూరంగా పోయి తల ఎత్తి చూస్తే కానీ మొత్తం కనపడనంత ఎత్తుగా పెరిగిపోయింది.. నేనున్నాను అంటూ ఆత్మీయంగా పలకరించింది చల్లగాలితో నా నేస్తం. అది అలా ఉండిపోవడానికి.. దాన్ని అలా అక్కడివారు ఉండనివ్వడానికి కారణం.. నేను ఆ చెట్టు నాటిన స్థలం ఆ లేఅవుట్లో పార్క్‌కి కేటాయించబడడమే. ఆ విషయం మొక్క నాటిన రోజు నాకు తెలియదు, అపుడదంతా అది ఓ నిర్మానుష్యమైన ఖాళీ ప్రదేశం. నిజంగా అమితమైన ఆనందానికి, అనంతమైన సంతృప్తికి, ఒక భావోద్వేగానికి లోనైన క్షణాలవి..

నా 'చింత' నేస్తంలో నాన్న కనిపించిన క్షణాలవి. మళ్ళీ రెండవసారి 7 ఫిబ్రవరి 2026 వ తేదీ కలబురిగి లో శిశుమందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్ళినప్పుడు మళ్ళీ నా నేస్తాన్ని ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని పలుకరించి వచ్చాను. నా నేస్తం ఎందరికో నీడనిస్తూ, గాలినిస్తూ అలా ఉండడం నాకెంతో ఆనందాన్ని కలిగించింది. మీకూ అలాంటి నేస్తాలు ఉండే ఉంటాయి. ఉంటే ఒకసారి వెళ్ళి చూసిరండి, ఒకవేళ మీకు అటువంటి నేస్తం లేకపోతే ఈ రాబోయే వర్షాకాలం ఓ చిరకాల నేస్తాన్ని మీ పరిసరంలో నాటండి. మన తరువాత మన ఆశయాలకు చిహ్నంగా అది భావితరాలకు ఉపకరిస్తూ స్ఫూర్తిదాయకంగా నిలబడతుంది. వృక్షో రక్షతి రక్షిత: ★

# కవిత

పంచపరివర్తనలే పంచప్రాణాలు మనకు
వీటిననుసరిస్తూనే నడవాలి మునుముందుకు

కుటుంబ ప్రబోధన్
కలసి ఉంటూ కలసి తింటూ కలతలన్నీ మరచిపోతూ
పెద్దలను గౌరవిస్తూ పిల్లలను ప్రేమిస్తూ
అభిప్రాయ భేదాలను పురిటిలోనే పెరకి వేసి
ఆదర్శ కుటుంబముగా మనుగడను సాగిద్దాం

పర్యావరణ పరిరక్షణ
ప్లాస్టిక్ వినియోగమె ప్రాణాంతకమవును మనకు
ఇకనైనా కనులు తెరిచి వినియోగం మానుదాం
పర్యావరణ రక్షణయే మన రక్షణగా యెంచి
ఆరోగ్యంతో కూడిన దేశాన్ని నిర్మిద్దాం.

స్వదేశీ వస్తు వినియోగం
స్వదేశీ వస్తు వినియోగమే మనకు శ్రీరామరక్ష
విదేశీ వస్తు వినియోగం వేస్తుంది పెద్ద శిక్ష
ఆడంబరములు వద్దు స్వదేశీ మంత్రమ్మేముద్దు
ఆచరణలో చూపిద్దాం. స్వావలంబన సాధిద్దాం.


సామాజిక సమరసత
కులము కన్న గుణము మిన్న అన్నాడు వేమన్నణ
కులభేదపు కోటలెన్నో కూల్చాడు బ్రహ్మన్న
కులభేదం వదిలి మనం భారతాంబ పుత్రులుగా
సమరసతను పాటిస్తూ సోదరులుగా మెలుగుదాం

పౌర విధులు
రాజ్యాంగం అంటేనే హక్కులనే మాటమరచి
పౌరవిధుల ఆచరణకు కంకణ బద్ధుల మవుదాం
ఉచితాలకు తలవొగ్గక నీతిగా ఓటును వేద్దాం
జాతీయ భావాలు ప్రతి మనిషిలో నాటుదాం

రచన. శ్రీ రాం సత్యనారాయణ
సహ ఆచార్యులు
శ్రీ సరస్వతీ శిశమందిర్ ఆసిఫాబాద్.

★

# మన భారతీయం-మహాదేవాలయం




**రచన:**
**విద్యాభారతి పండిత బృందం**

**పుస్తక పరిచయం :** అద్దేపల్లి నరసింహారావు

మూడవ తరగతి నుంచి పదవ తరగతి దాకా విద్యార్థులను అత్యున్నత సంస్కారవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించినవి 'సంస్కృతి బోధమాల' పుస్తకాలు. ఆ పుస్తకాలను పరిచయం చేసే వ్యాసాలలో మొదటిది ఫిబ్రవరి నెల 'స్ఫూర్తి' పత్రికలో ప్రచురితం అయింది. ఆ వ్యాస పరంపరలో రెండవది అయిన ప్రస్తుత వ్యాసంలో నాలుగవ, ఐదవ తరగతి పుస్తకాల గురించి ప్రస్తావిస్తున్నాము.





**భా**రతీయ జ్ఞాన పరంపర ఆధారిత 'సంస్కృతి బోధమాల' పుస్తకాల లక్ష్యం ఏమిటో 'విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్' పుస్తకాల ముఖచిత్రం వెనకపేజీలలో స్పష్టంగా ప్రకటించింది. 'యువతరం హిందుత్వ నిష్ఠ, రాష్ట్రభక్తితో ఓతప్రోతమై శారీరక , ప్రాణిక, మానసిక, బౌద్ధిక, ఆధ్యాత్మిక వికాసాన్ని సంపూర్ణంగా పొందాలి....' అనే వాక్యంతో ఈ లక్ష్య ప్రకటన ప్రారంభం అవుతుంది. ఈ పుస్తకాలన్నింటిలో ఈ ప్రకటనను పొందుపరిచారు. జాతీయ గేయం 'వందేమాతరం'తో మొదలు పెట్టి మన దేశ భౌగోళిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక తదితర స్వరూపాలను ఆవిష్కరించే దిశగా పాఠ్యాంశాలను రూపొందించారు.




4వ తరగతి పుస్తకంలో నాలుగు ధామములు, సప్తపురము, కుంభమేళాలు నిర్వహించే స్థలాలు, పండుగలు, ఉత్సవాలు, పవిత్ర పర్వతాలు.... మొదలైన అంశాల గురించి ప్రశ్నలు, గేయాలు, ఖాళీలు పూరించడం వంటి ప్రక్రియల ద్వారా వివరించారు. భారతీయ సంస్కృతి, సంస్కారాల పరంపర, నమ్మకాలకు ఉన్న శాస్త్రీయ ఆధారాలు అత్యంత ఆసక్తికరంగా పేర్కొన్నారు. పది భారతీయ భాషలను నేర్చుకొనేలా ప్రేరణ కలిగించడం, జ్ఞాన పరంపరను స్థూలంగా ప్రస్తావించడం; యోగ విశిష్టత, శాస్త్రవేత్తలు, మన సంగీతం, మన నృత్యరీతులు, ప్రేరణా మూర్తుల గురించి సంక్షిప్త పరిచయాలు ఈ పుస్తకాన్ని సంపన్నవంతం చేశాయి. విద్యార్థి వీటిని ఎంతవరకూ నేర్చుకున్నాడో అంచనావేసే ప్రశ్నపత్ర స్వరూపాన్ని కూడా ఆచార్యులు అందించారు.

**భిన్నత్వంలో ఏకత్వం**

5వ తరగతి పుస్తకం విద్యార్థిని జ్ఞాన సముపార్జనామార్గంలో మరికొంత ముందుకు తీసుకువెళు తుంది. 'భారతదేశం హిందూదేశం' అనే విభాగంలో 'భిన్నత్వంలో ఏకత్వం మన జాతీయత్వం' అని బోధించారు. నాలుగు శంకర మఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు, పవిత్ర నదులు, పర్వతాలు, పర్వదినాలు, జాతరలు, విదేశాలలో ఉన్న మన పుణ్య క్షేత్రాలు, భారతీయ ఆశ్రమ వ్యవస్థ, మహాపురాణాలు.... తదితర విభాగాలు విద్యార్థిలో జ్ఞాన దాహాన్ని పెంచుతాయి. విద్యాభారతి కార్యదర్శి నివేదనతో ఈ పుస్తకం ముగుస్తుంది. '.... మనం ఈ దిశలో మరింత అన్వేషించాలి, నేర్చుకోవాలి, అర్థం చేసుకోవాలి మరియు వివరించాలి. అప్పుడే ఈ ప్రయత్నం విజయవంతం అవుతుంది. జ్ఞానదాత అయిన తల్లి సరస్వతి మనందరికి అలాంటి బలాన్ని ప్రసాదించాలి...' అని నివేదనలో మార్గనిర్దేశం చేశారు. ★




**ప్రచురణ**

శ్రీ సరస్వతీ విద్యాపీఠం, ఇం.నెం.6-3-597/ఎ/7, వెంకటరమణకాలని,
ఖైరతాబాద్, హైదరాబాద్-500004
ఫోన్.నెం. 040-23316084, 9441866647లో సంప్రదించవచ్చు.

**నిర్వహణ**

శ్రీ సరస్వతీ విద్యాపీఠం-తెలంగాణ, విద్యాభారతి-ఆంధ్రప్రదేశ్

(26వ పుట తరువాయి భాగం ...)

→ భాష అర్థవంతంగా మరియు సహానుభూతితో నిండి ఉంటుంది.

→ పిల్లలు భావాల గురించి మాట్లాడడం నేర్చుకుంటారు.

**ప్రశ్న: కథ చెప్పడం ఎలా చేయాలి?**

**1. వయస్సుకు తగిన కథలను ఉపయోగించండి.**

→ చిన్న పిల్లలకు సరళమైన, చిన్న కథలు ఎంచుకోండి.

→ క్రమంగా కథల పొడవు మరియు క్లిష్టతను పెంచండి.

→ పరిచయమైన వాతావరణం మరియు పాత్రలను ఉపయోగించండి.

**2. కథను పరస్పర చర్యతో నింపండి.**

→ కథ మధ్యలో ప్రశ్నలు అడగండి.

→ ఊహించమని ప్రోత్సహించండి. (" తర్వాత ఏమి జరుగుతుందని మీరు అనుకుంటున్నారు?")

→ పదాలు లేదా శబ్దాలను పిల్లలతో పునరావృతం చేయించండి.

**3. స్వరం, భావ వ్యక్తీకరణ మరియు హావభావాలను ఉపయోగించండి.**

→ పాత్రలకు అనుగుణంగా స్వరం మార్చండి.

→ ముఖాభినయాలు మరియు చర్యలను ఉపయోగించండి.

→ ఇది పిల్లల దృష్టిని నిలుపుతూ అర్థం చేసుకోవడాన్ని మెరుగుపరుస్తుంది.

**4. దృశ్య సహాయాన్ని ఉపయోగించండి.**

→ చిత్ర పుస్తకాలు, పప్పెట్లు, ఫ్లాష్కార్డులు లేదా వస్తువులను ఉపయోగించండి.

→ దృశ్యాలు ముఖ్యంగా చిన్న పిల్లలకు అర్థగ్రహణంలో సహాయపడతాయి.

**5. మళ్లీ చెప్పడం మరియు పాత్రాభినయాన్ని ప్రోత్సహించండి.**

→ పిల్లలు తమ మాటల్లోనే కథను మళ్లీ చెప్పేందుకు అవకాశం ఇవ్వండి.

→ పప్పెట్లు, చిత్రాలు లేదా నాటకీకరణను ఉపయోగించండి.

→ భాగంగా లేదా మిశ్రమ భాషలో ఇచ్చే సమాధానాలను కూడా అంగీకరించండి.

**6. కథలను పునరావృతం చేయండి.**

→ పునరావృతం పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని మరియు భాషపై పట్టు పెంచుతుంది.

→ పరిచయమైన కథలను పిల్లలు ఆనందంగా వింటారు మరియు ప్రతి సారి మరింతగా నేర్చుకుంటారు.

**7. కథలను నిజ జీవితంతో అనుసంధానం చేయండి.**

→ కథ పిల్లల అనుభవాలకు ఎలా సంబంధం ఉందో చర్చించండి.

→ పాత్రల భావాలు, చర్యల గురించి ప్రశ్నలు అడగండి.

**ప్రశ్న: కథలు ఎవరు చెప్పాలి?**

**1. తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు.**

→ ఇంట్లో ప్రతిరోజూ కథలు చెప్పడం బలమైన భాషా పునాదిని నిర్మిస్తుంది.

→ ఇంటి భాషలో చెప్పే కథలు అర్థగ్రహణాన్ని మరింత బలపరుస్తాయి.

→ తాతమ్మలు, అమ్మమ్మలు వంటి పెద్దలు సాంస్కృతిక సంపదను అందిస్తారు.

**2. ఉపాధ్యాయులు మరియు సంరక్షకులు.**

→ తరగతిలో కథ చెప్పడం ఒక నిత్య కార్యక్రమంగా ఉండాలి.

→ ఇది సర్కిల్ టైమ్ మరియు ఆటల ఆధారిత అభ్యాసంలో భాగంగా ఉండాలి.

→ ఉపాధ్యాయులు స్పష్టమైన, సంపన్నమైన భాషకు మాదిరిగా నిలుస్తారు.

(తరువాయి భాగం వచ్చే సంచికలో ...) ★

శిశు మందిరాల పునర్వైభవం కోసం - పూనుకున్న పూర్వ విద్యార్థులు

# పూర్వవిద్యార్థుల సమ్మేళనం - పాలమూరు



- నేపాల్ రెడ్డి
సహ సంయోజక్, పూర్వవిద్యార్థి పరిషత్, పాలమూర్ విభాగ్

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు కేంద్రంగా, 22 ఫిబ్రవరి 2026 ఆదివారం రోజున, బృందావన్ గార్డెన్స్ లో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 28 పాఠశాలల పూర్వ విద్యార్థులు మరియు పూర్వ, ప్రస్తుత ఆచార్యులు, ప్రబంధకారిణీ సభ్యులు, మరియు హితైషులు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సుమారుగా 3000 పైచిలుకు పూర్వ విద్యార్థులు, 250 పూర్వ ఆచార్యులు పాల్గొనడం విశేషం.

ఈ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య వక్తగా విచ్చేసిన విద్యాభారతి, దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి మాన్యశ్రీ అయాచితుల లక్ష్మణరావు గారు, దక్షిణ మధ్య క్షేత్ర పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు శ్రీ రెడ్డి గారి హరిస్మరణ్ రెడ్డి గారు, పూర్వ విద్యార్థి పరిషత్ దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి శ్రీ చొల్లేటి రాజారెడ్డి గారు, విభాగ్ కార్యదర్శి శ్రీ కుంటి ఎల్లప్ప గారు మార్గ నిర్దేశనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యవక్త అయాచితుల లక్ష్మణరావు గారు మాట్లాడుతూ, పరం వైభవం నేతు మేతత్స్వ రాష్ట్రం అంటూ సంఘం ప్రార్థించినా, జగసిర మౌరబనాయే భారత్ అంటూ శిశుమందిర్ విద్యార్థులు ప్రార్థించినా ఆ రెండిటి ఉద్దేశం ఒకటేనంటూ, ఆ ఉద్దేశంగా దేశవ్యాప్తంగా 24 వేల పాఠశాలలు నడుస్తున్నాయంటూ, నేడు దేశంలో శిశుమందిర్ పాఠశాలలు లేని రాష్ట్రం అనేది లేదంటూ, శిశుమందిర్ పాఠశాలలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ రోజు సమాజంలో వివిధ విభాగాలలో, సంస్థలలో అత్యున్నత స్థానాలలో ఉండడం దేశం గర్వించదగిన విషయమని, విలువలతో కూడిన వ్యక్తులను నిర్మాణం చేయడమే శిశుమందిరాల లక్ష్యమని, అటువంటి శిశు మందిరాల కోసం ఈ పాఠశాలల్లో చదువుకుని ప్రయోజకులైన పూర్వ విద్యార్థులు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు శ్రీ రెడ్డిగారి హరిస్మరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ శిశుమందిరాల పునర్వైభవ స్థితి సాధనలో పూర్వ విద్యార్థుల పాత్ర కీలకమని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ బృహత్తర కార్యంలో పూర్వ విద్యార్థులు కంకణబుద్ధులు కావాలని, సమాజ నిర్మాణ క్షేత్రాలైన శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలను సమాజ ఆకాంక్షలకనుగుణంగా నిర్మితం చేసి సమాజానికి అందించాల్సిన బాధ్యత పూర్వ విద్యార్థులందరిదీ అంటూ ప్రసంగించడం జరిగింది.

ఈ సమ్మేళన లక్ష్యాన్ని, ఉద్దేశాన్ని ప్రస్తావన చేస్తూ, పూర్వ విద్యార్థి పరిషత్ కార్యదర్శి శ్రీ చొల్లేటి రాజారెడ్డి గారు సమాజ నిర్మితము, సమాజ పోషితము, సమాజాంకితమై ఈ శిశుమందిర్ పాఠశాలలు నడుస్తున్నాయి. ఈ పాఠశాలలు దేశ భవిష్యత్తును నిర్ణయించగలవని, సర్వాంగీన వికాసవంతులైన వ్యక్తి నిర్మాణకార్యంతో, జాతి పరమవైభవ స్థితికి మూల స్తంభాలైన శిశుమందిరాలను భావితరాలకు అందించడంలో పూర్వ విద్యార్థులు కార్యోన్ముఖులు కావాలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలమూరు విభాగ్ సంయోజక్, కల్వకుర్తి పాఠశాల పూర్వ విద్యార్థి శ్రీ యద్మ మాధవ రెడ్డి గారు కల్వకుర్తి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిన కారణంగా నూతన భవన నిర్మాణం కోసం 25 లక్షల సహకారాన్ని ప్రకటించడం జరిగింది.

పెద్దమందడి పాఠశాల కోసం సొంత భవనం నిర్మించుకోవడానికి డిప్యూటీ తహసీల్దారు శ్రీ అశోక్ గారు 25 లక్షల విలువైన అర ఎకరం స్థలాన్ని పాఠశాలకు

సహకారంగా ప్రకటించడం జరిగింది.

వనపర్తి శిశుమందిర్ పాఠశాలను సీబీఎస్సీ పాఠశాలగా నిర్వహించుటకు అక్కడ పూర్వ విద్యార్థులు కోటి రూపాయల సహకారాన్ని ప్రకటించారు.

అంతేకాకుండా అచ్చంపేట పాఠశాలతో పాటు పాలమూరులో ఉన్న ప్రతీ జిల్లా కేంద్రాలలో సీబీఎస్సీ పాఠశాలలను నిర్మించాలని పూర్వ విద్యార్థులంతా ఈ సమ్మేళనం సందర్భంగా సంకల్పించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ శ్రీమతి డి.కే అరుణ గారు గద్వాల పాఠశాల భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాల స్థలాన్ని గద్వాల పట్టణంలో ఏర్పాటు చేయుటకు సహకరిస్తానని సభాముఖంగా ప్రకటించడం విశేషం.

ఈ కార్యక్రమానికి ఆహ్వానించడానికి వెళ్ళినప్పుడు శిశుమందిర్ పూర్వ విద్యార్థి, తెలంగాణ క్యాబినెట్ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారు ఉమ్మడి పాలమూరులో ఆవాసం పాఠశాల నిర్మించడానికి స్థలం కేటాయించే విషయంలో సహకరిస్తామని మాట ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమానికి మూతబడిన పాఠశాలల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు, వారి పాఠశాలలను పునః ప్రారంభించుకుంటామని ప్రతినబూనారు. ఈ సమ్మేళనం సందర్భంగా, రామిరెడ్డి కంటి ఆసుపత్రి డాక్టర్ విజయ్ రెడ్డి గారు సీబీఎస్సీ పాఠశాల నిర్మాణం కోసం 50 లక్షల ఆర్థిక సహకారాన్ని అందిస్తామని ప్రకటించడం జరిగింది. అలాగే డాక్టర్ శ్రీనివాసరావు గారు వారి మిత్రబృందమైన డాక్టర్లచే శిశు మందిరాల పునర్వైభవ స్థితికి అన్ని విధాల సహకరిస్తామని ప్రకటించారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జన్మ శతాబ్ది సందర్భంగా ఉమ్మడి పాలమూరు శిశుమందిర్ పాఠశాలల పూర్వ విద్యార్థులచే నిర్వహించబడిన
ఈ సమ్మేళనానికి పాలమూరు విభాగ్ అధ్యక్షులు శ్రీ ఓబుగారి శ్రీనివాసయ్య గారు, ఉపాధ్యక్షులు శ్రీ మద్ది అనంతరెడ్డి గారు, శిబిర వ్యవస్థ ప్రముఖ్ శ్రీ అశోక్ రెడ్డిగారు, పూర్వవిద్యార్థి పరిషత్ విభాగ్ సహసంయోజక్ శ్రీ నేపాల్ రెడ్డి గారు, పూర్వవిద్యార్థి పరిషత్ కోశాధికారి శ్రీ మల్లికార్జున గారు మొదటి నుండీ వెన్నుదన్నుగా ఉంటూ సహాయ సహకారాలు అందించడంతోపాటు శిశుమందిరాల పునర్వైభవ సాకారం కోసం వారి సహకారం ఎప్పుడూ ఉంటుందని ప్రకటించడం జరిగింది.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు బాల్యపు స్మృతులను గుర్తుచేసుకుని ఆనందించడంతో పాటు, తమ ఉన్నతికి కారకులైన ఆచార్యులను గౌరవప్రదంగా సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ప్రముఖులు శ్రీ బండారి శాంతకుమార్ గారు, తెలంగాణ ప్రాంత పూర్వ విద్యార్థి పరిషత్ బాధ్యులు శ్రీ బొడ్డు శ్రీనివాస్ గారు, పాలమూరు విభాగ్ ప్రభారి శ్రీ సాకేతన్ రెడ్డి గారు, శిబిర ప్రముఖ్ శ్రీ శ్రీరాంరెడ్డిగారు, సహ ప్రముఖ్ శ్రీ యుగేందర్ రెడ్డి గారు , పరిషత్ కార్యకారిణి సభ్యులు శ్రీ రజనీకాంత్ గారు, పూర్వాచార్య ప్రభారి శ్రీ కండే సాయి శంకర్ గారు, పుర ప్రముఖులు, హితైషులు పాల్గొని పాలమూర్ శిశుమందిర్ పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనాన్ని విజయవంతం చేయడం జరిగింది. ★



**విశ్వరూపనగర్ :-** శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం – శ్రీ శారదాధామము సంచాలితముగా నిర్వహించబడుతున్న శ్రీ సరస్వతీ బాల సంస్కార కేంద్రము "విశ్వరూప నగర్ " యందు విభాగ్ సేవా సంయోజకులకు సేవా బస్తీలోని శ్రీ సరస్వతీ బాల సంస్కార కేంద్రములో ప్రత్యక్ష శిక్షణ. ★

**కోటి సువర్ణాలిచ్చినా మానవ దేహంలో గడిచిన క్షణం మరల దొరకదు. ఒక్కొక్క క్షణం చాలా విలువగలదని గుర్తుంచుకోండి.** – సంత్ ఏకనాథ్

**వార్తలు**

సంస్కృతీ బోధ పరియోజన ద్వారా నిర్వహించబడిన అఖిలభారత నిబంధ ప్రతి యోగిత వ్యాసరచన పోటీలలో తెలుగు మరియు ఆంగ్ల భాషలలో నిర్వహించబడిన పోటీలలో అఖిల భారత స్థాయిలో ప్రథమ స్థానము పొందిన విద్యార్థులు చిరంజీవి మల్లగల సాంవిక శిశు వర్గ నందు ఐదవ తరగతి శ్రీ సరస్వతీ శిశు మందిర్, కరీంనగర్ ఉన్నత బాలవర్గ విభాగంలో, బొల్లి ఆదిత్య ఏడవ తరగతి శ్రీ సరస్వతీ శిశు మందిర్ కరీంనగర్ కిషోర్ వర్గ స్థాయిలో, వజ్జల శ్రీరామ్ పదవ తరగతి శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం చొక్కా రాంపూర్ విద్యార్థులు ప్రథమ స్థానము కైవసం చేసుకున్నారని పై విద్యార్థులను అభినందిస్తూ శ్రీ సరస్వతీ విద్యాపీఠం ధూళిపాల కాశీ విశ్వనాథం తెలంగాణ ప్రాంత సంస్కృతీ పరియోజన ప్రముఖ్ తెలియజేశారు. ★

---







**మడకశిర :–** ఆచార్య ప్రశిక్షణా వర్గ మడకశిర సంకులంలో మార్గదర్శనం చేస్తున్న పెద్దలు శ్రీ శ్రీనివాసమూర్తి గారు–ప్రభుత్వ ఉపాధ్యాయులు, మరియు శ్రీ JS. లింగేశ్వరప్ప గారు–జిల్లా సేవా ప్రముఖ్ –ప్రభుత్వ ఉపాధ్యాయులు. ★

---

## సంస్కార కేంద్రాల సామూహిక కార్యక్రమం








**ఖమ్మం:–** శ్రీరామకృష్ణ విద్యాలయం పట్టణంలోని వివిధ బస్తీలలో నిర్వహిస్తున్న సంస్కార కేంద్రాల (ఉచిత ట్యూషన్ సెంటర్లు) ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల నెలవారీ సమావేశాన్ని నిర్వహించింది. ఈ కేంద్రాలు విభాగ్ ప్రెసిడెంట్ శ్రీ దేవకీ వాసుదేవ రావు గారి మార్గదర్శకత్వంలో, సమీప వర్గాల పిల్లలకు విలువ ఆధారిత విద్యతో పాటు విద్యాపరమైన సహాయాన్ని అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాయి. Escientia Advanced Sciences Private Limited మద్దతుతో ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది. ప్రస్తుతం, 16 సంస్కార కేంద్రాలు పాఠశాల మార్గదర్శకత్వంలో చురుకుగా పనిచేస్తున్నాయి మరియు కేంద్రాల సంఖ్యను పెంచడానికి నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయి, తద్వారా వెనుకబడిన ప్రాంతాల నుండి ఎక్కువ మంది పిల్లలు ఉచిత విద్యా మద్దతు మరియు విలువ–ఆధారిత అభ్యాసం నుండి ప్రయోజనం పొందవచ్చు. వివిధ కేంద్రాల నుండి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాఠశాలలో ఆనందకరమైన మరియు సుసంపన్నమైన పరస్పర చర్య కోసం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో భాగస్వామ్యం, అభ్యాసం, జట్టుకృషిని ప్రోత్సహించేందుకు పలు పోటీలు, కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల శ్రవణ నైపుణ్యాలు, శ్రద్ధ మరియు చురుకుదనాన్ని పెంపొందించడానికి రూపొందించిన ఇంటరాక్టివ్ గేమ్‌లతో కార్యక్రమం ప్రారంభమైంది. పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని, కార్యక్రమాల సమయంలో విశేషమైన చురుకుదనాన్ని ప్రదర్శించారు.

దీని తర్వాత ఆకర్షణీయమైన క్విజ్ పోటీ జరిగింది, ఇక్కడ విద్యార్థులు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ మరియు ఇండియన్ హిస్టరీకి సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. క్విజ్ పాల్గొనేవారి మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహిస్తూ వారి జ్ఞాపకశక్తి మరియు అవగాహనను బలోపేతం చేయడానికి సహాయపడింది. ★

## శ్రీ సరస్వతీ విద్యాపీఠము ప్రాంత కార్యాలయ ప్రారంభోత్సం



శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత కార్యాలయ ప్రారంభోత్సం మార్చి 7 వ తేదీ ఉదయము 2.30 నిమిషములకు శాస్త్రోక్తకంగా శాంతి హోమం, గృహ ప్రవేశం జరిగింది . శ్రీ సరస్వతీ విద్యా పీఠము కేంద్ర కార్యాలయం అన్ని శిశు మందిరములకు ప్రేరణ, స్ఫూర్తిదాయకంగా , స్ఫూర్తిని ఇవ్వాలని పిలుపునిచ్చారు .

అనంతరం జరిగిన సభా కార్యక్రమములో కార్యాలయ భవన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమములో విద్యాభారతి అఖిల భారత కార్యదర్శి శ్రీ దేశ్రాజ్ శర్మ జీ, విద్యాభారతి అఖిల భారత కార్యకారిణి సదస్సులు శ్రీ కాశీపతి, విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి శ్రీ లింగం సుధాకర రెడ్డి, విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి శ్రీ ఆయాచితుల లక్ష్మణ రావు, విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎల్.వి.సుబ్రమణ్యం, శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ పతకమూరి శ్రీనివాస రావు, శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వెంకట లక్ష్మీ మరియు విభాగ్ / జిల్లా / సంకుల అధికారులు పాల్గొన్నారు. ★

---

## పూర్వ విద్యార్థి శక్తి మనకు జాతీయ శక్తి

**సరస్వతీ నగర్ :-** భాగ్యనగర్ విభాగ్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిరము-సరస్వతీ నగర్ యందు పూర్వ విద్యార్థులు మరియు పూర్వాచార్యుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి శ్రీ లింగం సుధాకర రెడ్డి మార్గదర్శనం చేస్తూ...శిశు మందిర పూర్వ విద్యార్థులుగా సమాజానికి, దేశానికి మన ద్వారా సామాజిక కార్యక్రమములు జరగాలని, ఈనాడు మన శిశు మందిరము నుండి సమాజము, ఏమైతే అపేక్షిస్తుందో, అపేక్షకు అనుగుణముగా మన శిశు మందిరములను తీర్చిదిద్దాలని మార్గదర్శనం చేశారు.

శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ పతకమూరి శ్రీనివాస రావు మార్గదర్శనం చేస్తూ...." పంచ పరివర్తన్ " ను మనము అందరము శిశు మందిర పూర్వ విద్యార్థులుగా ఆచరించి, సమాజానికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత అధ్యక్షులు ప్రొ॥ తక్కళ్ళపల్లి తిరుపతి రావు మార్గదర్శనం చేస్తూ...పూర్వ విద్యార్థులు మనకు జాతీయ శక్తి . శిశు మందిర పూర్వ విద్యార్థులుగా మనము నేర్చుకున్న సంస్కారము సంస్కారము సంస్కారము సమాజమునకు చేరాలి . సంస్కారములు చిట్టచివరి బస్తీకి చేరాలి అని మార్గదర్శనం చేశారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠము ప్రాంత పూర్వ విద్యార్థి సంయోజకులు శ్రీ బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ....ఈనాడు శిశు మందిరము పూర్వ విద్యార్థులు అనేక మంది పాఠశాల ప్రబంధాకారిణి/జిల్లా/ విభాగ్ కార్యకారిణిలో ఉండి శిశు మందిరముల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారని, శిశు మందిరముల పూర్వ వైభవము తీసుకొనిరావడానికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని శ్రీ బొడ్డు శ్రీనివాస్ పూర్వ విద్యార్థులను కోరారు.

మొత్తము 1941 మంది పూర్వ విద్యార్థులు సమ్మేళనమునకు రిజిస్టర్ చేసుకోగా 1521 మంది పూర్వ విద్యార్థులు సమ్మేళనం యందు పాల్గొన్నారు . పూర్వాచార్యులు 50 మంది,శ్రేయోభిలాషులు 100 మంది పాల్గొన్నారు. ★

# విద్యాభారతి - ఆంధ్రప్రదేశ్

## 2026 ఆచార్య ప్రశిక్షణ వర్గ మే 01 నుండి మే 16 వరకు

### ఆచార్య ప్రశిక్షణ వర్గలు - తేదీలు

| వర్గల | వివరములు | తేదీలు | రోజులు | శుల్కము |
|---|---|---|---|---|
| 1. | పూర్వప్రాథమిక పూర్వార్థ వర్గ (అరుణ నుండి 2వ తరగతి వరకు) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 2. | పూర్వప్రాథమిక ఉత్తరార్థ వర్గ (అరుణ నుండి 2వ తరగతి వరకు) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 3. | ప్రాథమిక పూర్వార్థ వర్గ (3,4,5 తరగతులు బోధించువారికి) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 4. | ప్రాథమిక ఉత్తరార్థ వర్గ (3,4,5 తరగతులు బోధించువారికి) | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 5. | మాధ్యమిక, ఉన్నత పూర్వార్థ వర్గ (6,7) (8,9,10) తరగతులు బోధించువారికి | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 6. | మాధ్యమిక, ఉన్నత ఉత్తరార్థ వర్గ (6,7) (8,9,10) తరగతులు బోధించువారికి | 01.05.2026 మధ్యాహ్నము నుండి 16.05.2026 మధ్యాహ్నము వరకు | 15 | 4,500/- |
| 7. | ప్రధానాచార్యుల వర్గ | 17.05.2026 మధ్యాహ్నం నుండి 21.05.2026 మధ్యాహ్నం వరకు | 05 | 1,500/- |

**వర్గ కేంద్రము :-**

1. ప్రిపరేటరీ లెవెల్, మిడిల్ అండ్ సెకండరీ లెవెల్ శిక్షార్థులు చేరుకోవలసిన స్థలము :-
   శ్రీ రామకృష్ణా డిగ్రీ & పి.జి. కళాశాల, యస్.బి.ఐ. కాలనీ, నంద్యాల.
2. **సంప్రదింపులకు :-**
   1) శ్రీ వి.సి.నరసింహులు -9493546753 2) శ్రీ వి.కృష్ణమోహన్ -9492348528
   3) శ్రీ విజయ్ కుమార్-7386249875 4) శ్రీ నారాయణ -9849693149

RNI No. : 32283
SPHOORTHY (MONTHLY)
Volume : 50 Issue : 04
April - 2026

Postal Reg. No. : D/RNP/HCD-1204/2024-26
Published on 25th of Every Month
Posted on 29th & 30th Every Month
Posting at BPC-IV Partika Channel, Nampally, Hyderabad-01



బాదేపల్లి:- శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ బాదేపల్లి పాఠశాలలో సేవలందించి పదవి విరమణ పొందిన శ్రీమతి నోముల కళావతి గారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తి గ్రాట్యూటీ చెక్కు అందజేయుచున్నవారు శ్రీ ఓబుగారి శ్రీనివాసయ్య పాలమూరు విభాగ్ అధ్యక్షులు. శ్రీ పల్నాటి బాలరాజు పాలమూరు జిల్లా కార్యదర్శి శ్రీ నోముల కృష్ణయ్య పాలమూరు జిల్లా సభ్యులు మరియు విభాగ్ అంకేక్షక్ తిరుపతి రామకృష్ణ ఉన్నారు.

బాన్సువాడ:- శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బాన్సువాడ పాఠశాల నందు పదవీ విరమణ పొందిన మోరల్ మంజుల రాణి గారికి పాఠశాల తరపున గ్రాట్యుటీ రూ॥52,662/-లు మరియు పదవీ విరమణ పొందిన దొడ్డిమీది వెంకటలక్ష్మి గారికి రూ॥59,640/-లు గ్రాట్యుటీ పాఠశాల తరపున చెల్లించడం జరిగినది వారు అందించిన సేవలకు గాను పాఠశాల తరఫున వీరిద్దరిని సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు ప్రధానాచార్యులు, కార్యదర్శి నగేష్ గారు పాల్గొన్నారు.






హిందూపురం పాఠశాల 54 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ టి.ఎన్. సోమశేఖర్ గారి సేవా కాలాన్ని పురస్కరించుకుని రూ॥ 4,722 గ్రాట్యూటీని బి. వెంకట్ రాములు కార్యదర్శి శ్రీ కె.పీ. కళ్యాణ్ గారు అందజేశారు. పాఠశాలకు అందించిన సేవలకు గాను విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రబంధకారిణి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.